TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 216 పేజీలు - 09 ఆదివారం 29 జూన్ 2025

## పివి గురించి ఎంత చెప్పకున్నా తక్కువే

● సముచిత గౌరవం ఇచ్చిన ఘనత బిఆర్ఎస్‌దే: కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్28:** మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ నివాళులు అర్పించారు. సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి... ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు. భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గ్టటెక్కించిన మహా మేధావి పీవీ అని కొనియాడారు. తన సొంత భూమిని ప్రభుత్వానికి అప్పగించి దేశంలో కీలకమైన భూసంస్కరణలను ప్రారంభించిన మహనీయుడు పీవీ అని అన్నారు. గురుకుల విద్యాలయాలకు అంకురార్పణ చేసి విద్యారంగానికి ఎనలేని సేవలు చేసిన పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించిందని గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని.. నెక్లెస్ రోడ్‌కు పీవీ మార్గ్ అని పేరు పెట్టడమే కాకుండా.. పీవీ ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తీర్మానం పంపిందన్నారు.






## 2029లో నియోజకవర్గాల

# పునర్విభజన

● జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్‌దే ● పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది ● కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం ● పిజెఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్28:** 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా మిగతావి 2లో




## శుభాంశు శుక్లాతో ప్రధాని మోడీ సంభాషణ

☛రోదసీ యాత్ర నవశకానికి నాంది అని వెల్లడి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 28:** శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణాన్ని.. భారత మానవ సహిత యాత్ర 'గగన్‌యాన్'కు తొలి అడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శుక్లా చరిత్రాత్మక యాత్ర కేవలం రోదసికే పరిమితం కాలేదని, వికసిత్ భారత్ వైపు మిగతావి 2లో

## మహా టీవీకి బిఆర్ఎస్ లీగల్ నోటీసులు




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్28:** ఫోన్ టాపింగ్ అంశంలో భారత రాష్ట్ర సమితి అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై దురుద్దేశపూర్వకంగా ఫేక్ వార్తలు ప్రసారం చేసిన మహా టీవీకి బిఆర్ఎస్ లీగల్ మిగతావి 2లో

## నేడు పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభం

● అమిత్ షా చేతలు మీదుగా బోర్డుకు శ్రీకారం
● ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే
● నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్



**తొలి అక్షరం/నిజామాబాద్,జూన్28:** పసుపు బోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మిగతావి 2లో




## బహుముఖ్ బనారస్ ఓ మంచి పుస్తకం

- ఆవిష్కరించి అభినందించిన వెంకయ్యనాయుడు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్28:** పోలీసు అధికారిగా ఉండి మంచి పుస్తకం రాయడం గొప్ప విషయం అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. కిల్లాడ సత్యనారాయణ రచించిన పుస్తకం 'బహుముఖ బనారస్' ను వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయోధ్య ఆలయ జ్ఞాపికను సత్యనారాయణ మిగతావి 2లో

## జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయరు..?

● నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
● 4న నిరుద్యోగుల చలో సచివాలయానికి బిఆర్ఎస్ మద్దతు
● పోస్టర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ నేత హరీష్ రావు




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్28:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. హాలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరియట్ సమ్మె పోస్టర్‌ని హరీష్‌రావు మిగతావి 2లో



## మహా న్యూస్‌పై దాడి హేయమైన చర్య

- దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్28:** తెలుగు న్యూస్ టీవీ ఛానల్ 'మహాన్యూస్' హైదరాబాద్ ప్రధాన కార్యాలయంపై దుండగులు శనివారం దాడి చేశారు. కర్రలు, రాళ్లతో ఆఫీస్ మీద దాడి చేసి బిల్డింగ్ అద్దాలు, కార్ల అద్దాలు పగులగొట్టారు. కర్రలతో ఆఫీస్‌లోకి చొరబడేందుకు ప్రయత్నిఒచారు. ఈ ఘటనపై సర్వత్రా విమర్శలు మిగతావి 2లో

## ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

● ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు
● జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్




**తొలి అక్షరం/గద్వాల,జూన్28:** పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... మిగతావి 2లో

## పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

☛ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్
☛నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్28:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహా రావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. పీవీ నరసింహా రావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల మిగతావి 2లో

# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

(మొదటి పేజీ తరువాయి)

పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు ఢిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# శుభాంశు శుక్లాతో ప్రధాని మోడీ సంభాషణ

(మొదటి పేజీ తరువాయి)

సాగుతున్న ప్రయాణానికి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో ప్రధాని మోదీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా 'భారత్ మాతా కీ జై' నినాదాలతో 'ఐఎస్ఎస్' మార్మోగింది. 'మిషన్‌లో భాగంగా మీరు ప్రస్తుతం భారత్‌కు చాలా దూరంగా ఉన్నప్పటికీ.. దేశవాసుల హృదయానికి దగ్గరగా ఉన్నారు. మీ రోదసి ప్రయాణం నవ శకానికి నాంది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే విద్యార్థుల సంకల్పాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుంది' అని శుభాంశును ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే శుభాంశు స్పందిస్తూ.. ఇదంతా తానొక్కడి ఘనత కాదని, యావత్ దేశం సమష్టి విజయమని చెప్పారు. 'భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంది. ఇక్కడినుంచి మొదటిసారి మన దేశాన్ని చూసినప్పుడు.. అది మ్యాప్‌లో కంటే చాలా పెద్దదిగా, గొప్పగా కనిపించింది. ఈ భూమి అంతా మన నివాసంగా, మనమంతా దాని సభ్యులుగా అనిపిస్తోంది. సరిహద్దులు, విభజన రేఖలు లేని ఏకత్వ భావన కలుగుతోంది' అని అన్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్ ద్వారా భారత్‌కు చెందిన శుభాంశు శుక్లా సహా పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ -విస్నీవ్స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లు అంతరిక్షంలోకి వెళ్లారు. భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయలుదేరిన వీరి వ్యోమనౌక.. గురువారం సాయంత్రం 'ఐఎస్ఎస్'కు చేరుకుంది. డాకింగ్ అనంతరం వీరంతా అందులోకి ప్రవేశించారు. ఈ మిషన్‌లో భాగంగా 14 రోజులపాటు అక్కడే గడపనున్నారు.

# మహా టీవీకి బిఆర్ఎస్ లీగల్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

నోటీసులు జారీ చేసింది. బిఆర్ఎస్ నాయకత్వంతో పాటు కెటిఆర్‌పై జర్నలిజం ముసుగులో మహాటీవీ మేనేజ్‌మెంట్ వ్యక్తిగతంగా విషం చిమ్ముతుండడంతో పార్టీ ఈ నోటీసులు ఇచ్చింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొన్ని రోజుల నుంచి తప్పుడు థంబ్ నేయిల్స్‌తో మహాటీవీ వార్తలు ప్రసారం చేస్తున్నదని, ఈ విషయంలో పలుమార్లు పార్టీ విజ్ఞప్తులు చేసినా కూడా మహా టీవీ ఎడిటోరియల్ విధానంలో మార్పు రాలేదని పార్టీ తెలిపింది. బిఆర్ఎస్ పార్టీకి, నాయకులకు చెడ్డపేరు తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా రూపొందించిన అసత్య కథనాలను ప్రసారం చేయడాన్ని మహాటీవీ ఆపలేదని, ఫేక్‌న్యూస్‌లు, అసత్య ఆరోపణలను తమ యూట్యూబ్ ఛానెల్‌తో విస్తృతంగా ప్రచారం చేయడాన్ని కొనసాగించిందని పేర్కొంది. తన యూట్యూబ్ ఛానెల్‌లో తప్పుడు థంబ్‌నెయిల్స్ పెట్టి బిఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత దూషణలు, అవమానకరమైన కథనాలను మహా టీవీ ప్రసారం చేసిందని తెలిపింది. బిఆర్ఎస్ నాయకులపై గతంలో అభ్యంతరమైన వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేతలు, చట్టవ్యతిరేక ప్రసారాలు చేసిన యూట్యూబ్ ఛానెల్స్‌కు పార్టీ నోటీసులు ఇవ్వగా, కొన్నింటిలో కోర్టులు గట్టి హెచ్చరికలు జారీ చేశాయి. మంత్రి కొండా సురేఖ వ్యవహారంలో బిఆర్ఎస్ వేసిన పరువు నష్టం దావా (రూ.100 కోట్లు)తో పాటు క్రిమినల్ డిఫమేషన్ కేసును విచారించిన కోర్టు ఆమెను మందలించిన విషయం తెలిసిందే. అంతేకాక ఎన్నికల సంఘం కూడా ఆమెకు హెచ్చరికలు జారీ చేసింది. తాజాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభుత్వంలోని కొందరు నాయకులతో చేతులు కలిపిన మహాటీవీ, బిఆర్ఎస్ పార్టీ పైన, నేతల పైన అడ్డగోలుగా దుష్ప్రచారం చేయడం పట్ల స్పందిస్తూ శనివారం లీగల్ నోటీసులు పంపినట్లు పార్టీ తెలిపింది. ఇప్పటికైనా మహాటీవీ తమ విధానాన్ని మార్చుకోకపోతే, కొండా సురేఖ కేసులో లాగే, పరువు నష్టం దావా, క్రిమినల్ డిఫమేషన్ చర్యలు తీసుకోవడాన్ని పార్టీ తప్పనిసరిగా భావిస్తోంది. వార్తా సంస్థగా మహా టీవీ బాధ్యతగా వ్యవహరించాలని, జర్నలిజాన్ని వ్యక్తిగత ఎజెండాలకు వేదికగా కాక, సమాజ ప్రయోజనాల కోసం వాడాలని భారత రాష్ట్ర సమితి విజ్ఞప్తి చేసింది.

# నేడు పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంఠేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించు కున్నామని అన్నారు. 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

# జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయరు..?

(మొదటి పేజీ తరువాయి)

శనివారం తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని.. నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన ఐదు అంశాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. స్కూటీ అంటే తనకు ఇష్టమని చెప్పిన ప్రియాంకాగాంధీ, మహిళ స్టూడెంట్స్‌కి ఇస్తామన్న స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీ చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న నిరుద్యోగ భృతి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు హామీలు ఇచ్చిన ప్రియాంకాగాంధీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు యూత్ డిక్లరేషన్ అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డిపైన ప్రియాంకాగాంధీ ఎందుకు మొట్టికాయలు వేయడం లేదని హరీష్‌రావు నిలదీశారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి, యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకునూరి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి కూడా ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులు వారి సమస్యలపై పోరాడాలని.. వారి న్యాయబద్ధమైన పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని మాటిచ్చారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల సాధనకు భారాస అండగా ఉంటుందని తెలిపారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. భారాస పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎన్నో ఆశలు పెట్టుకుందని.. కానీ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని దుయ్యబట్టారు. 'దగా క్యాలెండర్‌తో నిరుద్యోగ యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దని యువత ధర్నాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు.. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేవరకు కాంగ్రెస్ వెంట పడతాం. కమిషన్లు రావని రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానం గా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రేన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

## బహుముఖ్ బనారస్ ఓ మంచి పుస్తకం

(మొదటి పేజీ తరువాయి)

ఆయనకు అందించారు. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ..ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను సృశించిందని అన్నారు. మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది అని చెప్పారు. యువతలో మార్పు రావాలని, సామాజిక, సాంస్కృతిక పునర్ వైభవం సాధించాలని సూచించారు. హిందూ అనేది జీవన విధానం అని సంపద, జనాభా, విజ్ఞానం ఉన్న దేశం మనది అని పేర్కొన్నారు. ఇలాంటి పుస్తకాలు వికసిత భారత్ కు తోడ్పడతాయని ఆశిస్తున్నానని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు.ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు చాలా ఆనందంగా ఉందని నాయుడు అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ట్రాఫిక్ అండ్ రోడ్ సేఫ్టీ డీజీ కిల్లాడ సత్యనారాయణ రాసిన 'బహుముఖ బనారస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్పల్లలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను స్పృశించిందని చెప్పారు. కాశీ గురించి చెప్పకుండా భారత సంస్కృతి గురించి మాట్లాడలేమని తెలిపారు. పోలీసు అధికారిగా ఉండి కూడా ఇంత మంచి పుస్తకం రాయడం గొప్ప విషయమని కొనియాడారు. 'మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది. అందుకే దేశంలో నదులన్నీ స్త్రీల పేర్లే. ఈ నేల గొప్పదనం తెలిపే విధంగా నూతన విద్యావిధానం ఉండాలి. ఒక్కో నగరానికి ఒక్కో చరిత్ర ఉంది. అవన్నీ పుస్తకాలుగా రావాల్సిన ఆవశ్యకత ఉంది' అని వెంకయ్యనాయుడు అన్నారు.

## పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్‌పై దాడి హేయమైన చర్య

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. మీడియాపై దాడి హేయమైన చర్య అని అన్నారు. మీడియాపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమర్థనీయం కాదని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. మహాన్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ (ఓజీరఐబఠ ఐబీపజీస ఉనీబీట) అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. పత్రికా విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమని చెప్పారు. మీడియా ప్రసారాలు, కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని తెలియజేసేందుకు చట్టపరమైన మార్గాలు ఉన్నాయని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం సహించరానిదని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వాస్తవాలను ప్రజలకి వివరిస్తున్న మహాన్యూస్‌పై దాడి చేయడం అప్రజాస్వామికమని అన్నారు. మహాన్యూస్ ఛానల్‌పై జరిగిన ఈ దాడిని ప్రజాస్వామ్యవాదవాదులు అందరూ ఖండించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఆపరేటర్

**తొలి అక్షరం/సూర్యాపేట,జూన్28:** హుజూర్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు శనివారం దాడులు చేశారు. ఈ దాడుల్లో భూ భారతి ఆపరేటర్ ఒక రైతు నుంచి రూ.12 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన తోట రాంబాబు అనే రైతుకు 12 ఎకరాల వారసత్వంగా వచ్చే గుర్తింపు ప్రొసీడింగ్ ఆర్డర్ కాపీ ఇవ్వడానికి కంప్యూటర్, భూ భారతి డేటా ఎంట్రీ ఆపరేటర్ కర్నాటి విజేతారెడ్డి రూ.20 వేలు లంచంగా డిమాండ్ చేశాడు.ఈ ఒప్పందంలో భాగంగా బాధితుడు శనివారం రూ.12 వేలు ఇస్తుండగా నల్లగొండ ఎసిబి డిఎస్పి జగదీశ్ చందర్ ఆధ్వర్యంలో అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కెమికల్ పరీక్షల అనంతరం నగదును స్వాధీనం చేసుకున్నారు. అవినీతికి పాల్పడ్డ డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను అదుపులోకి తీసుకొని హైదరాబాద్‌లోని నాంపల్లి ఫస్ట్‌క్లాస్ ఎసిబి స్పెషల్ జడ్జి ఎదుట హాజరుపరచనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

# స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ

**● పిల్లలకు అందజేసిన మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర గౌడ్**



**తొలి అక్షరం/మరిపెడ జూన్ 28:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, గాలి వారి గూడెం, గ్రామంలోని అప్పర్ ప్రైమర్ స్కూల్, (యుపిఎస్ )లో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, ప్రజాశక్తి రిపోర్టర్ ఆధ్వర్యంలో, గాలి వారి గూడెం గ్రామంలోని,అప్పర్ ప్రైమర్ స్కూల్, (యుపిఎస్ )లో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న, విద్యార్థిని ,విద్యార్థులకు,మరిపెడ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర గౌడ్, ముఖ్యఅతిథిగా విచ్చేసి నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మరిపెడ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర గౌడ్ మాట్లాడుతూ,ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థినీ విద్యార్థులకు చేయూతనివ్వడం అవుతుందని, మరింత శ్రద్ధగా చదువుకోవడానికి, ఈ నోట్ బుక్స్ సద్వినియోగం చేసుకొని, విద్యార్థిని, విద్యార్థులందరూ బాగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, ప్రజాశక్తి రిపోర్టర్, అంబేద్కర్ పూలే మహాజన సంఘం, కమిటీ సభ్యులు చింత దిలీప్, గాలి వారి గూడెం, అప్పర్ ప్రైమర్ స్కూల్, (యుపిఎస్) హెచ్ఎం, ఆర్,వెంకన్న, టీచర్స్, బి, మురళీధర్, ఎం, వీరన్న ,ఎస్ రాజేంద్ర, టి, సావిత్రి, ఏ, ప్రేమ్ కుమార్, రామకృష్ణ, నాగరాజు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# డోర్నకల్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రేఖా అనిల్ మళ్లీ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతారు

**● మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్**






**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 28:** డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కీలక పాత్ర పోషించిన రేఖా అనిల్ శనివారం ఉదయం తిరిగి కాంగ్రెస్ పార్టీలో కొనసాగనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో సన్నిధిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో'లక్షల రూపాయలు సిసి రోడ్లు సైడ్ కాలువలు తదితర పనులకు అభివృద్ధి పనులు జరిగినట్లు ఆయన తెలిపారు బెల్లం పట్టిక అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఏమి చేయక కాంగ్రెస్ పార్టీపై చెడు మాటలు చెబుతున్నారని అన్నారు ఇప్పటికైనా మీ పద్ధతులు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు అనంతరం డోర్నకల్ ప్రధాన యూత్ కార్యదర్శి రేఖా అనిల్ విలేకరులతో ఆయన మాట్లాడుతూ,కొంతకాలంగా జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నాను. ఆవేశంతో తీసుకున్న నిర్ణయాల వలన తాత్కాలికంగా కాంగ్రెస్ పార్టీ నుండి విరమించాల్సి వచ్చింది. అయితే ఈ వ్యవధిలో ప్రజల సమస్యలు, వారి ఆకాంక్షలు దగ్గరగా గమనించే అవకాశమొచ్చింది.నేను రాజకీయాల్లోకి వచ్చిన అసలైన ఉద్దేశ్యం పేద ప్రజల సంక్షేమం, యువతకు న్యాయం, సమాజంలో సామాజిక మార్పు సాధించడమే. ఈ లక్ష్యాలను సాధించాలంటే ప్రజా సంబంధ గౌరవాన్ని కలిగిన పార్టీ అవసరం అనిఅదే కాంగ్రెస్.మానియోజకవర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చూపించిన మార్గదర్శకత్వం, ఆయన శ్రమ, పార్టీ విలువలపై ఆయనకు ఉన్న నిబద్ధత నాకు ప్రేరణగా నిలిచాయి. ఆయన సూచనలతోనే మళ్లీ కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలని నిర్ణయించుకున్నాను. ఇది నా వ్యక్తిగత నిర్ణయం కాదు ప్రజల కోసం తీసుకున్న బాధ్యతాయుతమైన అడుగు.ఇకపై గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, న్యాయం సమానత్వం సంక్షేమం పట్ల నిబద్ధతతో ముందుకు సాగుతానని ఆయన చెప్పారు.డోర్నకల్ ఎమ్మెల్యే ఆదర్శ మేరకు శనివారం మళ్లీ కాంగ్రెస్ పార్టీలకు చేరినట్లు రేఖ అనిల్ తెలిపారుఈ కార్యక్రమంలోగ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి రమేష్. సోషల్ మీడియా మండల అధ్యక్షులు సతీష్. మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌని యాదగిరి. కాషాయకయ్య. రఘు. రాములు. తోపాటుపలువురు కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై రేఖా అనిల్ ఉత్సాహభరితంగా స్వాగతం పలికారు యువజన విభాగానికి కొత్త ఉత్తేజాన్ని తీసుకువస్తుందన్న నమ్మకం నాయకత్వంలో వ్యక్తమైంది.

# పనకబండ గ్రామానికి చెందిన లోతుకుంట సురేష్ కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్ అందచేత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన లోతుకుంట సురేష్ ఇటివల అనారోగ్య కారణంతో బాధపడుతూ హైద్రాబాద్ ఓ ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందగా వారి ఆర్థిక పరిస్థితి విషమంగా ఉండటంతో అదే గ్రామానికి చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశంని కలువగా వారిని వెంటనే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గం ఇంచ్చార్జ్ కడియం రామచంద్రయ్య దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి ట్రీట్మెంట్ కు సంబంధించిన బిల్లులు సేకరించి కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డికి క్యాంప్ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ కోరకు అర్జీ పెట్టుకోవడం జరిగింది. వారు స్పందించి వారికి హార్దిక సహాయం 15000 వేల రూపాయలు చెక్ మంజూరు చేయించారు. బీజేపీ క్యాంప్ కార్యాలయంలో కడియం రామచంద్రయ్య చేతుల మీదుగా చెక్ సురేష్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మోత్కూరు మండల ప్రభారి దండ శ్రీనివాస్ రెడ్డి , జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, బీజేపీ మోత్కూరు మండల అద్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, మండల నాయకులు వల్లపు మల్లేష్ యాదవ్, జింకల నవీన్, వేముల దశరథ, తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన భారతిలో విద్యార్థులకు సృజనాత్మకంగా విద్యా బోధన

**● పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్**



**తొలి అక్షరం/పర్వతగిరి జూన్ 28:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలోని చింత నెక్కొండ లోని విజ్ఞాన భారతి విద్యాలయంలో విద్యార్థులకు సృజనాత్మకతతో కూడినటువంటి విద్యా బోధన బోధిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్. విద్యార్థుల నుండి సృజనాత్మకతను వెలికితీస్తూ గుణాత్మకమైనటువంటి బోధనను అందిస్తూ,సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతూ విద్యార్థులలో ఉండే ప్రతిభ ను వెలికితీస్తూ విద్యా విధానాన్ని మెరుగైన కొత్త పోకడలతో పర్వతగిరి మండల కేంద్రంలోని అత్యద్భుతమైనటువంటి విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఏకైక విద్యా సంస్థ విజ్ఞాన భారతి విద్యాలయం, చింత నెక్కొండ, పాఠశాలలోని తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థు లకు సాంఘిక శాస్త్రంలోని అగ్నిపర్వత విస్ఫోటన దృగ్విషయాన్ని విస్ఫోటన ప్రక్రియను స్విచ్ బుడ్డిని పేలుస్తూ లైవ్ లో చూపిస్తూ విద్యార్థి యొక్క మూర్తిమత్వాన్ని మేలుకొలుపుతూ, శాస్త్రీయ పద్ధతిలో విద్యను అందిస్తున్న విద్యా కేంద్రం విజ్ఞాన భారతి విద్యా ఆలయం. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి రజిత– సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న విద్యా విధానంలో కేవలం తీరి విద్యా విధానం విద్యార్థుల లో మేల్కొలిపే విధంగా లేదని, శాస్త్రీయ పద్ధతుల ద్వారా విద్యార్థిని మేధో శక్తిని మెరుగుపరిచే విధంగా శాస్త్రీయ దృక్పథంతో కూడినటువంటి ఎక్స్పరిమెంట్స్ ల ద్వారా విద్యా విధానాన్ని అందిస్తే విద్యార్థి యొక్క భవితవ్యం మెరుగుపడుతుందని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కొయ్యడ సుధాకర్, అంజాద్ పాష, అనిల్ కుమార్, సరిత, రజిత, సుమలత, రాజేశ్వరి, స్వాతి, మహేశ్వరి ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ సభ్యులు పెద్దిచే మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్ రావు జ్ఞాపకార్థంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారిచే మానవాళి ప్రాణం కోటి జీవరాశులకు చెట్లే మూలాధారం కనుక గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండలం లింగగిరి గ్రామంలోని లింగయ్య ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో మర్రి మొక్కను నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి బాల్నే వెంకన్న మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్,స్థానిక లింగగిరి ఎంపీటీసీ రాజన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు శ్రీనివాస్,మండల సోషల్ మీడియా బోడ మురళి నాయక్,మండల నాయకులు కొండవీటి ప్రదీప్ కుమార్,అనుముల కుమార్ స్వామి, కుండే మల్లయ్య, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ రవి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి గొంగిడి సునీత - మహేందర్ రెడ్డికి మాదిగలపై ఇంత కోపమా?

**● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఇంజ నరేష్**

**● గోంగిడి మహేందర్ రెడ్డిని అడ్డుకొని తరిమిన చల్లూరు మాదిగ సోదరులు**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ దళిత కుటుంబాలు సుమారుగా 70 కుటుంబాలు వారికి ఉండబడే వారి తాతల నుంచి సంక్రమించిన సొంత భూమిలో చేపలు వేసుకోవడం కోసం మట్టి తీయడం జరిగింది. చెరువులో మట్టి తీస్తున్నారు అంటూ గొంగిడి మహేందర్ రెడ్డి ఆరోపణలు చేస్తూ చల్లూరు గ్రామంలో శుక్రవారం రోజు హడావిడి చేస్తూ 70 మాదిగ కుటుంబాలను నానా రకాల ఇబ్బందుల పాలు చేస్తున్నారు మహేందర్ రెడ్డి. ఇది నీకు తగునా మాదిగలను ఉసురు పోసుకున్న ఏ పార్టీ మిగలలేదు మీ బీఆర్ఎస్ పార్టీ కూడా మిగలదు రాజకీయం చేయడానికి నీకు వేరే సమస్య దొరకలేదా దళిత సోదరులను రాజకీయం కోసం వాడుకుంటున్నావు అంటూ ఇంజ నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ గ్రామంలో ఏది జరిగిన కావాలనే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై అపవాదు మోపుతున్నారని ఇంజ నరేష్ అన్నారు. మీరెన్ని అబద్ధాల ప్రచారాలు బీర్ల ఐలయ్య గారిపై చేసిన ప్రజలు ఎవరు నమ్మరని ఐలయ్య నీతి నిజాయితీ కలిగిన నాయకుడని ఇంజ నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ఎండీ యూసుబి(భర్త రహీం) అనారోగ్యంతో బాధపడుతూ, అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవ తీసుకొని 5,00,000 (ఐదు లక్షల రూపాయలు) మంజూరు చేయించడం జరిగింది.ఈ చెక్కును ఆమె కుటుంబానికి ఈ రోజు ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పేద, దిగువ, మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చేలా మానవతా విలువలతో కూడిన పాలన అందించడమే మా లక్ష్యం. ఎవరూ ఆరోగ్య సమస్యల వల్ల అప్పుల బారిన పడకుండా, ఆర్థిక భారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది" అని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,ఎండీ కరీం, ఎండీ జమాల్,ఎండీ షానూర్, ఎండీ గౌస్, తదితరులు పాల్గొన్నారు.



# లక్క పురుగుల నివారణకు పురుగుల మందు స్ప్రే

**- చేపించిన నెక్కొండ గ్రామపంచాయతీ ఈఓ సదానందం**



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ గ్రామసభలో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న లక్కపురుగుల సమస్యపై గ్రామ ప్రజలు చేసిన ఫిర్యాదు పై స్పందించిన నెక్కొండ గోదాములలో లక్కపురుగు ల నివారణకై పురుగుమందును స్ప్రే చేయించిన నెక్కొండ గ్రామపంచాయతీ ఈవో సదానందం.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గోదాం యాజమాన్యానికి లక్కపురం నివారణకు సూచనలు చేసిన ఈవో నెక్కొండ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజీపీగా భీమగాని హరిబాబు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, అదే తరహా జిల్లాలోని అన్ని జూనియర్ కోర్టుల పరిధికి గాను అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా బీమగాని హరిబాబునియామకమయ్యారు. శుక్రవారం ఆయన భాద్యతలు చేపట్టిన సంధర్భంగా మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావును కలిసారు. అభినందించిన కలెక్టర్ పారదర్శకంగా న్యాయ సేవలు అందించి ఏజీపీగా మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు.తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్యకు ఈ సందర్భంగా హరిబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రమాదవశాత్తు గాయపడిన వారిని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామానికి చెందిన బేతి ఆంజనేయులు మరియు ఆయిల వినోద్ లు ఇటివల ప్రమాదవశాత్తు గాయపడి హైదరాబాద్ కొత్తపేట లోని సాయి సంజీవని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి హైదరాబాద్, కొత్తపేట్ లోని సాయి సంజీవని హాస్పిటల్లలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# శ్రీ శ్రీనివాస పిల్లల ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా,జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని న్యూ కుమ్మరి వాడ డాక్టర్ పద్మజ ఆసుపత్రి ఎదురుగా గల శ్రీ శ్రీనివాస పిల్లల జనరల్ ఆసుపత్రిలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు తాడూరి నరోత్తం తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ జి అఖిల డాక్టర్ ప్రశాంత్ పోకలలు సుమారు 200 మందికి బిపి షుగర్ గుండె థైరాయిడ్ లకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వడిచర్ల కృష్ణ యాదవ్, తాడూరి బిక్షపతి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం, 5 వేల ఆర్థిక సహాయం అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో శనివారం రోజున ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు బయ్యా జ్ఞానేందర్ సహాయంతో వారం రోజుల క్రితం సాయిగూడెం గ్రామనికి చెందిన ఆలేటి స్వరూప భర్త అంజయ్య మరణించడం జరిగింది. వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం మరియు ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందించడం జరిగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకాయల శ్రీను, బొడ్డు మల్లేష్, గడిపే యాదేలి, ముద్దేపాక నరేష్,మృతురాలి కుటుంబ సభ్యులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవీ విరమణ కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సి హెచ్ ఓ గా పని చేసి ఉద్యోగ విరమణ చేస్తున్న కొండం కరుణాకర్ గౌడ్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**- ఎస్సీ హాస్టల్ వార్డెన్ బిక్షం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిన చేసినహాస్టల్ వార్డెన్ (HWO) బిక్షం . ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను హాస్టల్లో చేర్పించి నాణ్యతమైన విద్య, భోజనం, స్నాక్స్,యూనిఫామ్, తదితరమైన వస్తువులు అందిస్తాము అని వారు స్పష్టంచేశారు.అనంతరం నూతన విద్యార్థులు ఎస్సీ హాస్టల్లో చేరటానికి అడ్మిషన్లు జరుగుచున్నవీ అని ప్రతి విద్యార్థులు తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు.

# జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన విద్యా వేత్తలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా,జూన్ 28:** ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొంది హైదరాబాద్‌లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం వారి నివాసానికి వెళ్లి వారిని డిగ్రీ అండ్ పీజీ ప్రవేట్ కళాశాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణ రెడ్డి బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డిలు పరామర్శించినారు. వారు త్వరగా కోరుకోవాలని భగవంతుని వేడుకున్నారు.

# జానపద వృత్తి కళాకారుల సమస్యల పరిష్కారంకై చలో కలెక్టరేట్

**● పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అని పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. శనివారం రోజునా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ప్రజానాట్యమండలి మొదటి మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాలు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కళాకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి నెలకు 5వేల రూపాయలు పింఛను ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జులై ఆఖరి మాసంలో ఈ జిల్లాలో ఉన్నటువంటి జానపద వృత్తి కళాకారులైనటువంటి చందు, యక్షగానం, కోలాటం, బాగోతం, భజన కళాకారులకు, ప్రభుత్వం గుర్తించి కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని లేనియెడల జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు కాలుకు గజ్జ కట్టి చేత డప్పు పట్టి భుజాన గొంగడి వేసి పాలకుల విధానాలను ఆటపాటల ద్వారా కళాకారులను సమీకరించి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ వేముల బిక్షం, రైతు సంఘం మండల అధ్యక్షులు రామిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాయిని యాదిరెడ్డి, గుణబోయిన స్వామి, గొర్ల కాపరి జిల్లా కమిటీ సభ్యులు సిఐటియూ నాయకులు కొమ్ము ఎల్లయ్య పాల్గొన్నారు. నూతన ప్రజానాట్యమండలి ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులుగా సంఘపాక స్వామి, కార్యదర్శిగా ఎల్లంకి స్వామి, సహాయ కార్యదర్శిగా జమ్ముల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా కూరేళ్ల నాగయ్య, కమిటీ సభ్యులుగా బొల్లెపల్లి నవీన్, సంఘపాక అనిల్, ఏకగ్రీవంగా ఎన్నికైనారు .

# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలో చిట్టెడ్డీ జనార్ధన్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలోని బీసీ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అయినా బండారు రాజమ్మ , జినుకల లింగమ్మ, నూతన గృహానికి భూమి పూజ చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వలిగొండ మండలం మాజీ ఎంపీపీ చిట్టెడ్డి జనార్ధన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్లు జినుకల దానయ్య, చెమ్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మచ్చగిరి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం ధర్మకర్త బండి రవి కుమార్, మరియు చిట్టెడ్డి దామోదర్ రెడ్డి, పిట్టల సుధాకర్,చిలకమర్రి నరసింహచారి, బ్రహ్మ చారి, లోతుకుంట రాములు,రెబ్బాస్ రామకృష్ణ, గ్రామ కార్యదర్శి రమేష్, మరియు సిబ్బంది,అరుర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదల కలలు నెరవేర్చి, చీకటి జీవితాల్లో వెలుగులను నింపిన కాంగ్రెస్ పార్టీ

**● లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన పిఎసిఎస్ వైస్ చైర్మన్‌లు అల్లం నాగేశ్వర్ రావు, అంబటి మహేందర్ రెడ్డిలు**



**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 28:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలం రైతు వేదిక లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నిరుపేద ప్రజల కలలు నెరవేర్చి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఇల్లు లేని వారికి పక్కాలను నిర్మించి వారి సొంత ఇల్లు కలలను నెరవేర్చి నిరుపేద కళ్ళల్లో ఆనందం నింపారని,కాంగ్రెస్ పార్టీ నీరు పేదల పార్టీ అని గరీబి హటావో అని నిరుపేదలకు ఇందిరాగాంధీ నుండి అండగా ఉంటూ వారికి భరోసా కల్పిస్తుంద ని అందులో భాగంగా తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా నిరుపేదలకు మహిళలకు అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలు పెడుతూ వారి అభివృద్ధికి పాటుపడుతు నిరుపేదలకు మహిళలకు చీకటి జీవితంలో వెలుగులు నింపుతున్నారని అల్లం నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగాకళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్, ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారుకేసముద్రం మండలం పరిధిలో ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో రైతు వేదిక నందు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ గారి ఆదేశాల మేరకు మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి 50 మంది లబ్ధిదారులకు మరియు13 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు,కేసముద్రం మున్సిపాలిటీ చెందిన 100 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను అందజేసిన ధన్నసరి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావులిమహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి గహకేసముద్రం పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డిలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా ఏ ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందిస్తుందన్నారు. మూడు నెలల సన్న బియ్యం ఒకేసారి అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె ప్రసన్న రాణి గారు, ఎమ్మార్వో జి వివేక్ గారు, రెవెన్యూ అధికారులు ఎండీ మాజిద్,సౌజన్య,పిసిసి మెంబర్ దశ్రు నాయక్ గారు,మాజీ ఎంపీపీ మల్సూర్ నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి,మాజీ సర్పంచ్ సాంబయ్య, మాజీ ఉప్పసర్పంచ్ బానోత్ వెంకన్న, అధికారులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న కాంగ్రెసు పార్టీ దళారులు

**● మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందచేసిన బిఆర్ఎస్ పార్టీ**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి-భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దళారులు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావాలంటే 20 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ ఇవ్వకుంటే బిల్లులు మంజూరు చేయమని హుకుం. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 20 మందికి పైగా లబ్ధిదారుల వద్ద పైసలు వసూలు చేసినట్లు ఆరోపణ.డొక్కాడని కుటుంబాల వద్ద డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా భువనగిరి పట్టణంలో 35 వార్డులలో మున్సిపల్ అధికారులు ఎంక్వయిరీ చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని శనివారం రోజు బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకీ వ్యవసాయ చట్టాలపై అవగాహన



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం శనివారం రోజున లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకి వ్యవసాయ చట్టాలపై అవగాహన కల్పిస్తూ రైతులతో చర్చించడం కోసం సాగు న్యాయ యాత్ర కార్యక్రమంలో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో చౌటుప్పల్ మార్కెట్లో గ్రామ రైతు వేదికకు వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ కమిషన్ మెంబర్ ఎం సునీల్ (అడ్వకేట్, వ్యవసాయ చట్టాల నిపుణులు) ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బస్వాపురం రిజర్వాయర్ నుండి గోదావరి జలాలను పిల్లాయిపల్లి కాలువలోకి వదలాలి

**● రైతులకు ప్రజలకు త్రాగు సాగునీరు కొరకు తక్షణం నీటిని విడుదల చేసి అందించాలి ● సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు డిమాండ్**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** పిల్లాయిపల్లి కాలువలోకి వెంటనే నీటిని విడుదల చేసి రైతులకు ప్రజలకు త్రాగు సాగు నీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,గంగాదేవి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారము చౌటుప్పల మండల కార్యదర్శి వర్గ సమావేశం కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలోని రైతాంగానికి కీలకంగా త్రాగు సాగుకు ఉపయోగపడుతున్న పిలాయిపల్లి కాలువ మరమ్మతులు వెడల్పు,లోతు కోసం నీటిని బందు చేసి నెల రోజులలో పూర్తి చేసి సాగు నీటిని విడుదల చేసి ఇస్తామని చెప్పి నిర్లక్ష్యం చేస్తున్న ఇరిగేషన్ అధికారులు అని ప్రశ్నించారు..? ఇప్పటికే అనేకమంది రైతులు నార్లు పోసుకొని నీటి కోసం ఎదురుచూస్తున్నారని, నారు ముదిరిపోయే ప్రమాదం ఉంది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాల్వ పనులు పూర్తిచేసి తక్షణం నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతాంగాన్ని సమీకరించి ఆందోళన చేపడుతామని కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వము అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి కొందరికే ఇవ్వడం ఎట్లా కరెక్టని ప్రశ్నించారు. ఇప్పటికైనా గ్రామాలలో అర్హత ఉండి దరఖాస్తు చేసుకొన్న ప్రతి ఒక్కరికి రాజకీయాల కతీతంగా ఇందిరమ్మ ఇండ్లను భూమాతలో వచ్చిన రెవిన్యూ భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వికలాంగులకు 6000 పింఛను వృద్ధులకు 4000 పింఛను ఇవ్వాలని అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని కృష్ణారెడ్డి కోరారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, చింతల సుదర్శన్, బోయ యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# యాంకర్ స్వేచ్ఛ మరణంపై తీవ్ర సంతాపం

**● నివాళులు అర్పించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పసన్ బండ్రు శోభారాణి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** సీనియర్ మహిళా జర్నలిస్ట్, టీవీ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్ అకాల మరణంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి. జీవితంలో తీవ్రమైన ఒత్తిడులు ఎదురవుతున్నవారు ఎవరైనా ఒంటరిగా ఉండకండి. దయచేసి నిపుణుల సహాయం తీసుకోండి. ఎన్ని కష్టాలున్నా, జీవితాన్ని ముగించాలన్న ఆలోచన ఎవరి మనసులోనూ రాకూడదని శోభారాణి విజ్ఞప్తి చేశారు.స్వేచ్ఛ మరణానికి కారణమైన పూర్ణచేందర్ పై కఠిన చెర్యలు తీసుకోవాలని కోరారు.మాజీ ఎంపీ సంతోష్ రావు వ్యక్తిగత సహాయాలుగా పనిచేస్తున్న పూర్ణచందర్. స్వేచ్ఛ మరణం మీద చాలా అనుమానాలు ఉన్నాయి. స్వేచ్ఛ మరణం మీద రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విచారించాలని కోరుతున్నాం అని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పసన్ బండ్రు శోభారాణి అన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో పీహెచ్డి సూపర్వైజర్‌గా ప్రొఫెసర్ మల్లం నవీన్ ఎంపిక



**తొలి అక్షరం/నర్సంపేట జూన్ 28:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపాల్‌ప్రొఫెసర్ మల్లం నవీన్ కి కాకతీయ యూనివర్సిటీ ఆంగ్ల విభాగం లో పీహెచ్డీ గైడ్ షిప్ ను అందించింది. వీరు ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్) సభ్యులుగా కొనసాగుతున్నారు.కాకతీయ యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ కే.ప్రతాప రెడ్డి, రిజిస్ట్రార్,ఆర్ట్స్ డీన్ వీరిని ఈ సందర్భంగా..అభినందించారు.తెలంగాణప్రభుత్వం నుండి స్టేట్ లెవెల్ బెస్ట్ టీచర్ అవార్డును, ఏల్టాయి నుండి నేషనల్ లెవెల్ బెస్ట్ టీచర్ అప్రిసియేషన్ అందుకుని,వివిధ నేషనల్ మరియు ఇంటర్నేషనల్ సెమినార్లలో దాదాపు 59 పరిశోధన పత్రాలను, వివిధ జర్నల్,పుస్తకాలలో దాదాపు 30 వ్యాసాలను ఇప్పటివరకు వీరు సమర్పించారు.ఈ సందర్భంగా జరిపిన సమావేశంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు,వివిధ కళాశాలల నుంచి అధ్యాపకులు ప్రొఫెసర్ మల్లం నవీన్ ని ఘనంగా సన్మానించారు.ఇందులో భాగంగా పరిశోధనలు చేసే విద్యార్థులకుమెంటారుగా ,సూపర్వైజర్ గా తన యొక్క విద్యార్థులు పరిశోధన గ్రంథం సమర్పించడంలో తగు సలహాలు సూచనలు ఇస్తూ పరిశోధక విద్యార్థుల యొక్క అత్యున్నత డిగ్రీ( పీహెచ్డీ పట్టా) పొందడంలో పారదర్శకంగా, నిజాయితీగా నాణ్యమైన పరిశోధనలు రావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ గొప్ప అవకాశం కల్పించిన కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కే. ప్రతాప రెడ్డికి, రిజిస్టర్, ఆర్ట్స్ డీన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కి ఉన్నత గౌరవం దక్కడంతో కళాశాల యొక్క కీర్తి మరో మైలురాయి దాటినట్టు అధ్యాపక మిత్రులు సిబ్బంది, విద్యార్థులు సంతోషాన్ని ప్రకటించారు.

## విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థానానికెదగాలి

**• హైకోర్టు అడ్వకేట్ ఈపూరి నర్సింహ స్వామి**





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 28:** మునిపంపుల ఉన్నత పాఠశాల మరియూ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఈపూరి నర్సింహ స్వామి ట్రస్టు ఆద్వర్యంలో తేది: 28-06-2025 శనివారం రోజు 1400 నోటు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మెన్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది నరసింహ స్వామి మాట్లాడుతూ నేను ఇదే పాఠశాలలో చదువుకొని ఇప్పుడు హైకోర్టు న్యాయవాదిగా ఉన్నత స్థితిలో ఉన్నానని విద్యార్థులందరూ టెన్త్ క్లాస్ తోనే చదువు ఆపకుండా డిగ్రీ, పీజీలు చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య , రవ్వా శ్రీహరి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కూడా ఇక్కడే విద్యనభ్యసించి ఉన్నత స్థానాలలో ఉన్నారని కొనియాడారు. అందరు విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, కుటుంబానికి, ఊరికి మంచి పేరు తేవాలని, ఎస్ ఎస్ సి లో మంచి రిజల్ట్స్ తేవడంలో కృషి చేసినందుకు స్టాఫ్ ను అభినందించారు. ఇదే రిజల్ట్స్ ప్రతీసారి తీసుకురావాలని , నేనూ ప్రతీ సంవత్సరం ట్రస్టు ద్వారా పాఠశాలకు సహాయ సహకారాలందిస్తానని తెలిపారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం దొడ్డి స్వామి మాట్లాడుతూ విద్యార్థులకు నోటుబుక్స్ అందించినందుకుగాను నర్సింహ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. మా పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా పాఠశాల తరపున నర్సింహ స్వామిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దర్మేందర్, స్టాఫ్ తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్, మంజుల, త్రివేణి ప్రసాద్, మంజుల, సరోజ, కంచి రవి, కృష్ణయ్య, రాకేశ్, అమరయ్య, గణేశ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సౌకర్యం కల్పించాలి: సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 28:** కురవి మండల కేంద్రంలోని నరసింహస్వామి శివాలయం హచ్చన్న నగర్ కాలనీకి నీటి సౌకర్యం కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కురవి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా అనంతరం గ్రామ పంచాయతీ ఈవో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.కార్యక్రమం ఉద్దేశించి ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సామా పాపయ్య మాట్లాడుతూ గత నెల రోజుల నుండి కాలనీ వాసులకు భగీరథ నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీవాసులకు భగీరథ పైపుల ద్వారా నీళ్లు వస్తున్నాయని గతంలో వేసిన బోరు ను సీజ్ చేశారు. దీంతో భగీరథ నీళ్లు రాక బోరు నీళ్లు లేక ప్రజలు గత నెల రోజుల నుండి కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాలనీ వాసులకు నీళ్ల సౌకర్యం కల్పించాలని లేనియెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు డిమాండ్ చేశారు. కాలనీ వాసులు భద్రకాళి, భూలచ్చమ్మ, యేసుమని, మచ్చ వెంకన్న, కోడి నరసయ్య, వీరభద్ర, నరసింహ, కిషన్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన రామన్నపేట ఎంఈఓ గవ్వ జ్యోతి



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 28:** రామన్నపేట మండల ఎంఈఓ గవ్వ.జ్యోతి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించినారు అనంతరం పాఠశాల హెడ్మాస్టర్ తో మిడ్ డే మీల్స్ వివరాలను నూతన అడ్మిషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు దుబ్బాక ప్రాంగణంలో ఉన్న పౌల్ట్రీ ఫార్మ్ సందర్శించి అక్కడ ఉన్న తల్లిదండ్రులతో మాట్లాడి 11 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల దుబ్బాకలో చేర్పించినారు అనంతరం దుబ్బాక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మీటింగ్ కండక్ట్ చేసి విద్యార్థుల సంఖ్యను పెంచాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సమయపాలన తప్పకుండా పాటించాలని తెలిపినారు

## మాజీ ప్రధానమంత్రి పివి నరసింహ రావు జయంతి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** భారతదేశ మహోన్నత వ్యక్తి, భారతరత్న , అపర చాణక్యుడు , గొప్ప బ్రాహ్మణ పండితుడు మన దేశ శ్రేయస్సుతో పాటు అభివృద్ధికి గట్టి పునాది వేసిన తెలంగాణ ఓరుగల్లు ముద్దు బిడ్డ పీవీ నరసింహారావు జయంతి. నిరంతరం నిశ్శబ్దాన్ని కప్పుకుని ప్రశాంతంగా సాగిపోయే గోదారమ్మలా కనిపించే పీవీ జీవితం ఎత్తుపల్లాల జలపాతం. రాజకీయంగా ఎలాంటి బలం, బలగం లేకపోయినా ఆలోచనా విధానంలో నూతనత్వం, ఆర్థిక వ్యవహారాల్లో చాణక్య తత్వం దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపే ధీరత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో తెగింపుతత్వమే ఆయన్ని దేశ ప్రధాని పీఠంపై కూర్చోబెట్టింది. బహుశా స్వాతంత్ర్య భారత చరిత్రలో ఇలాంటి అద్భుతంతో పోల్చే అద్భుతం ఇంకొకటి ఉండదేమో!వరంగల్ జిల్లా లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28న రుక్మాబాయమ్మ, సీతారామారావు దంపతులకు జన్మించారు పాములపర్తి వెంకట నరసింహారావు. ఈ పేరు నేటితరం వారికి పెద్దగా పరిచయం ఉండకపోవచ్చు! కానీ పీవీ నరసింహారావు అంటే తెలియనోళ్లు ఉండరు. నిరంతరం నిశ్శబ్దాన్ని కప్పుకుని పైకి గంభీరంగా కనిపించే పీవీ, దేశ ప్రగతికి దార్శనికుడు. తన మేథస్సుతో, ఆర్థిక సంస్కరణలతో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పట్టాలపై ఎక్కించి అపర చాణక్యుడిగా కీర్తిగడించారు. మారుమూల ప్రాంతం నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 1998 లో వాజపేయి ప్రభుత్వం జరిపిన అణుపరీక్షల కార్యక్రమాన్ని మొదలుపెట్టింది పీవీ ప్రభుత్వమే. ఆయన కాలంలోనే బాంబు తయారయింది. ఈ విషయాన్ని స్వయంగా వాజపేయే ప్రకటించాడు.

## రేవంత్ ప్రభుత్వానికి పేర్లు మార్చడం, విగ్రహాలు మార్చడమే సరిపోయింది

**• అన్నపూర్ణ కేంద్రాల పేరు మార్పు మంచి పద్దతి కాదు**

**• అన్నపూర్ణ అంటే ఆకలి తీర్చే అమ్మ... ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 28:** రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేర్లు మార్చడం, విగ్రహాలు మార్చడంతోనే సరిపోయిందని.... ప్రజల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోకుండా ఇలా పేర్లు మార్చడం సరైనది కాదని ఎమ్మెల్సీ నాగూర్ కుంట నవీన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రతి తెలుగు వారు అనపూర్ణ అనే పేరును ఒక పేరులా కాకుండా ఆకలి తీర్చే అమ్మలాగా భావిస్తారని అలాంటి సెంటిమెంట్ ఉన్న అన్నపూర్ణ కేంద్రాల పేరును మార్చి ఇందిరమ్మ క్యాంటీన్లుగా పేరు పెడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిర్ణయం సరైంది కాదని గత కొంతకాలం నుండి హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ భోజన కేంద్రాల ద్వారా ఎంతో మందికి 5 రూపాయలకే భోజనం అందించిందని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు.ద

## కాజీపేటలో వడ్డీ వ్యాపారి దారుణ హత్య



**తొలి అక్షరం/కాజీపేట జూన్ 28:** వడ్డీకి ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినందుకు ఓ వడ్డీల వ్యాపారిని హనుమకొండ జిల్లా కాజీపేటలో రైల్వే ఉద్యోగి దారుణంగా కత్తితో పొడిచి హత్య చేశాడు. కాజీపేట ఇన్స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి, స్థానికుల వివరాల ప్రకారం... వరంగల్ గిర్మాజీపేటకు చెందిన త్రిపురాది నవీన్ కుమార్(55) వడ్డీ వ్యాపారం చేస్తుంటాడు. ఈ క్రమంలో కాజీపేట రైల్వే క్వార్టర్స్ లో రైల్వే ఉద్యోగి అయిన గడ్డం ప్రవీణ్ కుమార్ కు గత ఆరు నెలల క్రితం వడ్డీకి 50 వేలు ఇచ్చాడు. వడ్డీకి ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని పలుమార్లు అడగడంతో ప్రవీణ్ కుమార్ కక్ష పెంచుకున్నాడు. శుక్రవారం డబ్బులు ఇస్తానని పిలిచి మద్యం తాగించాడు. మద్యం మత్తులో ఉన్న నవీన్ కుమార్ పై కత్తితో మెడ,తలపై పొడిచి దారుణంగా హత్యకు పాల్పడ్డాడు. మృతి చెందిన నవీన్ కుమార్ మెడలో ఉన్న 55 తులాల బంగారు పులిగోరు లాకెట్, 25 గ్రాముల బంగారు రుద్రాక్ష మాల, 40 గ్రాముల 8చేతి ఉంగరాలు, 35 గ్రాముల చేతి కడియం ఇవన్నీ తీసుకొని నిందితుడు ప్రవీణ్ కుమార్ పారిపోయాడు. బంగారం మొత్తం దాదాపు 6 లక్షల వరకు ఉంటుందని తెలుస్తుంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి వెళ్లి విచారించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని శనివారం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. మృతుని భార్య త్రిపురాధి మాధవి ఫిర్యాదు మేరకు కాజీపేట ఎస్సై నవీన్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పలు నేరాలతో సంబంధం ఉన్న ప్రవీణ్ కుమార్ ను రైల్వే ఉద్యోగం చేస్తుండగా పలు కేసుల్లో సస్పెండ్ అయ్యి తిరిగి ఉద్యోగంలో చేరాడు. శుక్రవారం రాత్రి నవీన్ కుమార్ ను హత్య చేయడంలో ప్రవీణ్ కుమార్ కు ఎవరైనా సహకారం అందించారా అన్న కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలయాల ప్రగతి ప్రదాత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

**• దేవాలయాల అభివృద్ధి కొరకై ఒక్క కోటి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ • కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డమీది రమేష్ ముదిరాజ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 28:** హిందూ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణలో దేవాలయాలు అత్యధికమైన ప్రముఖ పాత్ర పోషిస్తాయని, అటువంటి దేవాలయాల ప్రగతికై నిరంతరం పరితపిస్తూ, స్వయంగా భగవంతుని పట్ల అపరిమితమైన భక్తి భావం కలిగిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డమీద రమేష్ ముదిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎలికట్ట భవాని మాత దేవాలయం, చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయం, మామిడిపల్లి రామాలయం దేవాలయాలకు కొత్త కొత్త సొగసులు తీసుకురావడానికి ప్రతి దేవాలయానికి 50 లక్షల రూపాయల చొప్పున మూడు దేవాలయాలకు ఒక కోటి 50 లక్షల రూపాయల నిధులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంజూరు చేయించారు. స్వతహాగా భగవంతునిపై అపరిమితమైన భక్తి విశ్వాసము కలిగిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గతంలో ఎన్నో దేవాలయాలకు విరివిగా విరాళాలు ఇచ్చాడని, దేవాలయాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించాడని, ఇప్పుడు కూడా మూడు దేవాలయాలకు ఒకొకటి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం పట్ల భగవంతునిపై ఎమ్మెల్యేకు ఉన్న అచంచలమైన విశ్వాసానికి ఇదే నిదర్శనం అన్నారు. చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయానికి 50 లక్షల రూపాయలు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఎల్లప్పుడూ ఆంజనేయ స్వామికి జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని, రామనామ సంకీర్తనలతో, భజన కోలాటం పాటలతో ఆంజనేయ స్వామి భక్తి పారవశ్యంలో మునిగి తేలియాడే భక్తులలో ఒకరైన కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డమీద రమేష్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, మంజూరైన నిధులతో దేవాలయాలకు కొత్త సొగసులు తీసుకువచ్చి, సమస్యలను తీర్చి, భక్తుల అవస రాలకు తగ్గట్టుగా సకల సౌకర్యాలు కల్పించాలని ఆయా దేవాలయాల కమిటీలకు విన్నవిస్తున్నారు.

## యాదగిరిగుట్టపైన కొత్తగా ఏర్పాటైన సర్కిళ్లకు నామకరణం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి యాదగిరిగుట్ట మండలం యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కొండ చుట్టూ కొత్తగా ఏర్పాటు అయిన సర్కిళ్లకు నామకరణం చేసిన ఆలయ అధికారులు. ఒక్కొక్క సర్కిల్‌కు ప్రత్యేక విశిష్టత ఉండే విధంగా ఏర్పాటు చేశారు ఆలయ అధికారులు.సర్కిల్స్ వాటికి గల పేర్లు ఒకటికి రామా నుజ సర్కిల్, రెండవది శ్రీ హనుమాన్ సర్కిల్, మూడవది శ్రీగరు డ సర్కిల్, నాల్గవది యాదరూషి సర్కిల్, ఐదవది శ్రీప్రహ్లాద సర్కిల్.

## రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రిని కలిసిన జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును శనివారం నాడు మంత్రి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం నాడు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు అంశాలపై ప్రస్తావించగా మంత్రి సానుకూలంగా స్పందించారని వెంకటేశ్వర్లు తెలిపారు.


## అనారోగ్యంతో మరణించిన మల్లేష్ కుటుంబానికి సిపిఎం ఆర్థిక సహకారం



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 28:** సిరిపురం గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతి పరుడు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడు బొడ్డుపల్లి మల్లేష్ అనారోగ్యంతో మరణించగా సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కుటుంబానికి రూ.20,000/- ఆర్థిక సహకారం చేసి అండగా నిలిచింది.పేద కుటుంబామైన మల్లేష్ చిన్న వయసులోనే మరణించడం విచారకరమణి కుటుంబానికి సిపిఎం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు బల్గురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, రాపోలు ప్రభాకర్ నాయకులు దోమలపల్లి నర్సింహా, కంకల శేఖర్, కునూరు గణేష్,మోటే స్వామి,సిలువేరు రాజు, గుంజె సైదులు,వర్కాల నాగరాజు,సిలువేరు వెంకటయ్య, మొగిలి ముత్యాలు,బొడ్డుపల్లి రాము, శివరాత్రి సదానందం పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లి ఈరా నాగమ్మ గుడి నిర్మాణానికి విరాళం

**-1,00,000లక్ష రూపాయల విరాళం అందచేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/కేశంపేట,జూన్ 28:** కేశంపేట మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఈరా నాగమ్మ గుడి నిర్మాణానికి కొండారెడ్డిపల్లి గ్రామస్థుల కోరిక మేరకు ఈరా నాగమ్మ గుడి నిర్మాణానికి విరాళంగా 1,00,000 లక్ష రూపాయల విరాళాన్ని కొండారెడ్డిపల్లి గ్రామస్తులకు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు,కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు దినేష్ సాగర్, మధు,కర్ణకోట నరేందర్, అమరేందర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆంజనేయులు, శ్రీకాంత్ పోమాలపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కడారి రాజు జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 28:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదవ సంఘం ఉపాధ్యక్షులు కడారి రాజు జన్మదిన వేడుకలు ఘనంగాజరిగినవి ఈ కార్యక్రమంలో వారి స్నేహితులు పాక రాజు నాగటి వెంకన్న చిప్పలపల్లి మల్లేష్ సుర్వి రాకేష్ పాక మని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## శాంతియుత నిరసన దీక్షలను విజయవంతం చేయగలరు

**- ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 28:** ఈనెల 30 న ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమశ్రీనివాస్ రాష్ట్ర కమిటీఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని మండల నియోజకవర్గ లలో అన్ని జిల్లా కేంద్రాలలో శాంతియుత నిరసనలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిరసనలు కొనసాగుతాయని ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ వేసి గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చి 250 గజాల ఇంటి స్థలాన్ని 25 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించి మరియు డిమాండ్స్ 10వేల కోట్లతో సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని ఆరోగ్య బీమా కార్డుల ఇచ్చి బస్సు ట్రైన్లలో ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన స్థలం రామన్నపేట మండల కేంద్రంలో ఉంటుందని ఈ శాంతియుత నిరసనకు అన్ని మతాల కుల సంఘాల పార్టీల మద్దతు ప్రకటించాలని శాంతియుత నిరసనను విజయవంతం చేయాలని కోరుతున్నారు

## రాం నర్సింహ రెడ్డి మృతి చాలా బాధాకరం

**- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**తొలి అక్షరం/రామన్నపేట 28:** చిట్యాల మండలం వానిపాకల గ్రామానికీ చెందిన మదర్ డైరీ డైరెక్టర్ కర్నాటి ఉప్పల్ రెడ్డి సోదరుడు రాం నర్సింహరెడ్డి గుండెపోటుతో మర ణించగా వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

## సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడుకు తీవ్ర అస్వస్థత



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 28:** తీవ్ర అస్వస్థతకు లోనై ప్రభుత్వ జనరల్ హాస్పటల్ మహబూబాబాద్ లో చికిత్స పొందుతున్న సిపిఎం ఎల్లంపేట గ్రామ సీనియర్ నేత , నొపా ఉపాధ్యక్షులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు లింగంపల్లి దయానంద్ తండ్రి గారైన కామ్రేడ్ డాక్టర్ లింగంపల్లి బిక్షపతి ని పరామర్శిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య , మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునగంటి రాజన్న , అల్వాల వీరయ్య,ఆకుల రాజు, వ్యవసాయ కార్మిక సంఘ బాధ్యులు పాల్వాయి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 28:** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెందిన24 మంది లబ్ధిదారులకు మంజూరైన 12 లక్షల 28 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండల పార్టీ అధ్యక్షుడు లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలి

- జులై 7న దండోరా ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం వేడుకలను జయప్రదం చేయాలి
- గ్రామ సభ నిర్వహణ నూతన ఎంఆర్పిఎస్,ఎంఎస్పీ గ్రామ శాఖల ఎన్నిక
- నూతన దండోరా జెండా దిమ్మె నిర్మాణానికి శంకుస్థాపన
- ముఖ్య అతిథిగా హాజరైన ఎంఆర్పిఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ
- విశిష్ట అతిథులుగా హాజరైన ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఆలేరు మండలం శారాజీ పేట గ్రామంలోని ప్రధాన కూడలిలో మాదిగల గ్రామ సభ సీనియర్ ఎంఆర్పిఎస్ నాయకులు మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఆర్పిఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ, విశిష్ట అతిథులుగా హాజరైన ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు.ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పేరు పక్కన మాదిగ అని రాసి మాదిగలతో పాటు సబ్బండ పీడిత కులాల ఆత్మగౌరవ పతాకగా నిలిచిన ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ లను జనాభా ప్రాతిపధికన పంచాలని ఉద్యమించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టభద్దత సాధించి కోట్ల మాదిగల, ఉపకులాల జీవితాల్లో వేల వెలుగులు విరాజిమ్మే ఫలితాలు ఇచ్చే గొప్ప భవిష్యత్ ను ప్రసాధించాడని అన్నారు. వర్గీకరణ కోసం ఉద్యమిస్తూనే ఆరోగ్యశ్రీ సాధనలో, పెన్షన్ పెంపు పోరాటల్లో, సబ్బండ కులాలకు హక్కుల సాధన పోరాటాలకు దిక్సుచిగా నిలిచాడని భారత ప్రభుత్వం కృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని గుర్తించి పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని జులై 7 న ఎంఆర్పిఎస్ ఆవిర్భావ వేడుకలని, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జీని జిల్లా, గ్రామ దండోరా నాయకత్వం ఘనంగా సన్మానించడం జరిగింది. దండోరా మండల అధ్యక్షులుగా పనిచేసి ప్రస్తుతం ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్అనంతరం శారజీ పేట గ్రామ ఎంఆర్పిఎస్, ఎంఎస్పీ,నూతన గ్రామ శాఖలను ఎన్నుకోవడం జరిగింది.ఆలేరు– జీడికల్ మెయిన్ రోడ్డు వద్ద జెండా దిమ్మేకు శంకుస్థాపన వేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎంఆర్పిఎస్, ఎంఎస్పీ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య మాదిగ, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ పుట్టల కిష్టయ్య మాదిగ,సీనియర్ నాయకులు నాగరాజు మాదిగ, రామనర్సయ్య మాదిగ, కంతి దిలీప్ మాదిగ,సాయి మాదిగ, పవన్ మాదిగ,మహేష్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, రవి మాదిగ,పాండు మాదిగ, బాలరాజు మాదిగ,భిక్షపతి మాదిగ, రాము మాదిగ, శ్రీశైలం మాదిగ, దశరథ మాదిగ, కృష్ణ మాదిగ, ప్రకాష్ మాదిగ, రమేష్ మాదిగ, రాజు మాదిగ, కర్ణాకర్ మాదిగ, శ్రీను మాదిగ, గణేష్ మాదిగ, మహేందర్ మాదిగ, మల్లేష్ మాదిగ, సాయిరామ్ మాదిగ, ప్రశాంత్ మాదిగ నవీన్ మాదిగ, మహేందర్ మాదిగలతో పాటు పలువురు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగ్జీవన్ రావ్ చౌరస్తాలో మాజీ ప్రధాని పివి నరసింహ రావు జయంతి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం జగ్జీవన్ రావ్ చౌరస్తాలో మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి సందర్భంగా పూల దండతో ఘనంగా నివాళులర్పిస్తూ భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ కొత్తగూడెం భద్రాచలం అబ్జర్వర్ మాజీ ఫ్లోర్ లీడర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకి జన్మదిన వందనాలు.జూన్ 28న, భారతదేశ రాజకీయ చరిత్రలో ఓ మహోన్నత వ్యక్తి, భారతదేశపు రూపురేఖలను మారుస్తూ, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన పాములపర్తి వెంకట నరసింహారావు పుట్టినరోజు. దేశ భవితవ్యాన్ని మారుస్తూ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై ఉన్నటువంటి సందర్భంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి శ్రీకారం చుట్టిన ఈ మహానీయుడికి మనఊరు, మనదేశం, మన్నిస్తున్నతనము – జోహార్లు అర్పిద్దాం. బోధనా రంగం నుంచి దేశ నాయకత్వానికి 1921 జూన్ 28న తెలంగాణ రాష్ట్రం (అప్పటి హైదరాబాద్ రాష్ట్రం)లోని కరీంనగర్ జిల్లా వంగర గ్రామంలో జన్మించిన పీవీ నరసింహ రావు తొలుత వ్యవసాయ విద్యార్థిగా, తర్వాత న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించారు. వివిధ భాషలపై ఆసక్తి, చదువుపై ప్రగాఢమైన మక్కువ ఉండటంతో తాను ఓ మంచి రచయితగా, అనేక భాషల పండితుడిగా ఎదిగారు. ఆయనకు 15కి పైగా భాషలలో పాఠశాల



స్థాయి నుండి గ్రంథాల స్థాయిలో ప్రావీణ్యం ఉండేది. రాష్ట్ర స్థాయి నుంచి కేంద్ర స్థాయికి – తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన మొదటి నాయకులలో ఒకరైన పీవీ , స్వతంత్ర భారతం తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా సేవలందించారు. ఈ హోదాలో ఆయన చేసిన ముఖ్యమైన చారిత్రక చర్యల్లో ఒకటి – భూమి సంస్కరణలు. తెలంగాణ రైతాంగానికి భూమిని చట్టబద్ధంగా అందించాలన్న లక్ష్యంతో పీవీ వినియోగించని భూముల స్వాధీనం, భూమి హక్కుల పట్టాల పంపిణీ, భూమి పట్టాదారు రికార్డుల నమోదు, గ్రామీణ భూమి రక్షణ వంటి సంస్కరణలు చేపట్టారు.ఈ చర్యల వల్ల వందలాది ఎకరాల భూములు కొంతమంది పెద్దల చేతుల్లో నుంచి బయటికి వచ్చి వేలాది నిరుపేద రైతులకు న్యాయం జరిగేలా చేసింది. ఇది తెలంగాణలో గ్రామీణ సామాజిక సమత్వం సాధించడంలో గొప్ప మెరుగుదల.ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన ఆర్థిక విప్లవం: 1991లో దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన సమయంలో భారతదేశ ప్రధాని పదవిని స్వీకరించిన పీవీ నరసింహారావు. మన దేశం ఆర్థికంగా నయా పంథాను నిర్దేశించి,"లిబరలైజేషన్ – ప్రైవటైజేషన్ – గ్లోబలైజేషన్" మూడింటినీ ప్రాణం పోసారు. డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా నియమించి, భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ మార్కెట్‌కి తెరిచి పెట్టారు. సారాంశంగా: ఈ పుట్టినరోజు నాడు, పీవీ నరసింహారావు వ్యక్తిత్వాన్ని, నాయకత్వాన్ని, విజ్ఞానాన్ని – దేశాన్ని ఆర్థికంగా, రాజకీయంగా మలచిన కర్తృత్వాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయనకు మన ప్రణామాలు అర్పిద్దాం. "పీవీ రాజకీయం చేశారు కాదు – పాలనను నిర్వచించారు. భారతరాష్ట్రాన్ని వచనం నుంచి చర్య వైపు నడిపించిన మహానాయకుడు.ఈ కార్యక్రమా నిర్వాహకులు సేవాదళ్ జిల్లా యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, టౌన్ సేవాదళ్ అధ్యక్షులు డాకూర్ ప్రకాష్మజీ, కౌన్సిలర్ వడిచెర్ల కృష్ణ, సామాజికవేత్త గుర్రాల శ్రీనివాస్, చిన్నగారి బలరాం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కుమార్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ విలీన గ్రామాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి

- శనిగపురం సిపిఐ గ్రామ శాఖ మహాసభలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 28:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు విలీన గ్రామం శనిగపురం సిపిఐ శాఖా మహాసభ శనివారం చిట్టిమల్ల రామచంద్రు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. ముఖ్యంగా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో విలీన గ్రామాలకు బడ్జెట్ కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. విలీన గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లు,అంతర్గత సీసీ డ్రైనేజీలు ఏర్పాటు చేయించాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించిందని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ 14వ మహాసభ జూలై రెండున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడమైనదని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పట్టణ మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా జులై 5, 6 కొరివి మండల కేంద్రంలో జరిగే సిపిఐ మూడవ మహాసభలను వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో పడాల దేవయ్య 9వ వార్డు కన్వీనర్ మాలోతు రవీందర్, చిట్టి మల్ల రామచంద్రు, అబ్దుల్, గంట వెంకన్న, వేల్పుల వీరన్న, గంగాధరి సైదులు, చిట్టి మల్ల సారయ్య, కందుకూరి వేణు, చిట్టి మల్ల అశోక్ ,కందుకూరి మురళి, కల్లూరి బ్రహ్మచారి, బుసిపట్ల యాకన్న పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా విస్తృతస్థాయి కమిటీ ఎన్నిక




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 28:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక హనుమంతుని గడ్డ అంబేద్కర్ కమిటీ హాల్ లో ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం పోలేపాక ఎల్లయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ కోళ్ల శివ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. అదేవిధంగా కో-ఇన్చార్జ్ గా ఇసినేవల్లి అశోక్ మాదిగ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశిస్తూ జిల్లా ఇంచార్జ్ కోళ్ల శివ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం అంతిమ లక్ష్యాన్ని చేరుకోవడం జరిగింది. అదేవిధంగా జులై 7 నాటికి 31 సంవత్సరాలు కాబోతున్న మహబూబాబాద్ జిల్లాలోని ప్రతి మండలంలోనీ ప్రతి గ్రామంలో జెండా గద్దెల నిర్మాణాలు చేపట్టాలని తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ జిల్లా విస్తృత స్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులుగా1. బేతోల్ కిరణ్ మాదిగ 2. శ్రీనివాస్ రావు మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శిలుగా 1. మేడి ప్రశాంత్ మాదిగ 2. అట్టూరు మధు మాదిగ 3. కోమిరే ఉపేందర్ మాదిగ 4. పడిశాల అజిత్ మాదిగ జిల్లా సహాయ కార్యదర్శులుగా 1. చింత అనిల్ మాదిగ 2. కొత్తపెల్లి మధు మాదిగ3. మొండి తోక రమణ మాదిగ ప్రచార కార్యదర్శులుగా1. కోర్ని సురేష్ మాదిగ2. అంబాల కపిల్ దేవ్ మాదిగ3. లేదల్ల ఐలేష్ మాదిగ4. కొమ్ము రవీందర్ మాదిగఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక ప్రవీణ్ మాదిగ ,ఎంఎస్పి అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి యాకూబ్ పాషా, వివిధ మండలాల నుంచి మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్...

**- ఫోన్ చేసిన వెంటనే స్పందించిన కొందుర్గు గ్రామ సెక్రెటరీ సురేఖ**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 28:** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల చెక్కలోని గూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో నీటి వసతులు టాయిలెట్స్ లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



గమనించి వెంటనే స్పందించి నీటి సదుపాయాలను బా త్రూమ్స్ రిపేర్ చేయించిన సెక్రెటరీ సురేఖ కి ప్రత్యేక ధన్యవాదాల తెలిసిన జి విజయ్ కుమార్ గ్రామస్తులు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, విద్యాబోధనలు,వైద్య ఆరోగ్య సేవలను పరిశీలన

**• జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 28:** శనివారం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ మండలం సంద్రాలగూడెం, కురవి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ కమిటీలు ప్రభుత్వ సూచనలు ప్రకారం జిల్లాలో వేగంగా పనులను ప్రారంభించి, ఇండ్ల నిర్మాణానికి జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందన్నారు,స్వయం సహాయక బృందాలలో సభ్యులుగా ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ఇంటి నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇంటి నిర్మాణానికి కావాల్సిన అన్ని వసతులను క్షేత్రస్థాయిలో సమకూర్చుడం జరుగుతుందని తెలిపారు,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మార్కింగ్ భూమి పూజ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారులు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తగిన సూచనలు సలహాలు అందించి ఇండ్ల నిర్మాణం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, రాష్ట్రంలోనే జిల్లాను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం లబ్ధిదారులకు సొంత ఇంటి నిర్మాణం కోసం సంబంధిత అధికారులందరూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు,వేసవి సెలవుల అనంతరం జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా జిల్లాలో అన్ని విద్యాసంస్థలలో అధికంగా అడ్మిషన్స్ కల్పించామని జిల్లా విద్యాశాఖ యంత్రాంగం ప్రభుత్వ సూచించిన ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలందరికీ అత్యుత్తమ విద్య బోధనలు అందించాలని, సబ్జెక్టుల నైపుణ్యత విద్యార్థుల స్థితిగతులను పరిశీలిస్తూ క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం ఎగ్జామ్స్ నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు, నాణ్యమైన ఆహార పదార్థాలతో మధ్యాహ్న భోజనం అందించాలని, విద్యతోపాటు సాంస్కృతిక క్రీడల్లో వారికి శిక్షణ ఇవ్వాలని ఆయన సూచించారు, వసతి గృహాలలో చదువుతున్న వారికి మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం స్నాక్స్ డిన్నర్ లను అందించాలని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్ మెయింటైన్ చేయాలని పాఠశాలలు వసతి గృహాలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలను తగ్గించాలని, సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గునియా తదితర విష జ్వరాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.కలెక్టర్ వెంట స్థానిక ఎంపిడిఓ రఘుపతి రెడ్డి, కురవి తహసిల్దార్ బి.విజయ, సంబంధిత అధికారులు ఉన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి

**• ఎంఈఓలు ఖచ్చితంగా పాఠశాలలను సందర్శించాలి • ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి • మండలాల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లోని మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి • జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లను పెంచాలి • వయోజన విద్యపై ఫోకస్ పెట్టి అక్షరాస్యతను పెంచాలి: జిల్లా కలెక్టర్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 28:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్లోని ఎన్.ఐ.సి వి.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి, విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.మండలాల వారిగా ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాటశాలల్లో చేరిన విద్యార్దుల సంఖ్యను, నివేదికలను పరిశీలిస్తూ.. ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి విద్యార్థి యొక్క చదువుపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రత్యేకమైన బోధనా పద్ధతులను అవలంబించి విద్యార్థులకు చదువు నేర్పించాలని అన్నారు.ఎందులోనైతే విద్యార్థులు వెనుకబడి ఉంటారో అట్టి అంశాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో చదువు చెప్పాలని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రతి రోజు వారి వారి సబ్జెక్టులకు సంబంధించిన హెూంవర్క్ చేస్తున్నారా లేదా అనే విషయాన్ని ఉపాధ్యాయులు గమనించి తగిన సూచనలు చేయాలన్నారు. మండలాలలో ప్రతి ఎంఈఓ ప్రతిరోజు కనీసం ఒక పాఠశాలను సందర్శించవలెనని, సందర్శనలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు, చదవడం మరియు రాయడం తప్పనిసరిగా పరీక్షించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు ఇవ్వాలని, టైం టేబుల్ ప్రకారం సిలబస్ ను పూర్తి చేయాలని, పూర్తి చేసిన సిలబస్ లోని పాఠాలపై విద్యార్థుల సామర్థ్యాన్ని ఒకటి కి రెండు సార్లు పరీక్షించాలని అన్నారు.వరుసగా గైరహాజరవుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారు పాఠశాలలకు హాజరయ్యేలా తగిన చర్యలు తీసుకొనవలెను. విద్యార్థులందరూ 100 శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకొనవలెనన్నారు. సక్రమంగా హాజరు కాని ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. జిల్లా విద్యాశాఖ అధికారి.డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మధార్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, డి.సి.జి.ఓ శ్రీరాములు, కె.జి.బి.వి ప్రత్యేక అధికారి విజయ నిర్మల, మండలాల ఎం.ఈ.ఓ లు, విద్యాశాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

# మహా న్యూస్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా...

**• న్యూస్ ఛానల్ ఆఫీసులపై దాడి పత్రికా స్వేచ్ఛను హరించడమే • ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాకు మీరు ఇచ్చే విలువ ఇదేనా • ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి మీడియానే కదా... • మహా న్యూస్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్న టియూడబ్ల్యూజే ఐజేయు మఫీషియల్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ (పేపర్ శ్రీను)**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 28:** ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే మీడియా కార్యాలయాలపై అమానుషంగా దాడి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని, మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టి యు డబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మఫిషియల్ కమిటీ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ తెలిపారు. మహా న్యూస్ కార్యాలయం పై జరిగిన దాడి సందర్భంగా గుడిపల్లి శ్రీనివాస్ ఇంకా మాట్లాడుతూ కష్టనష్టాలకోర్చి, వ్యయ ప్రయాసల కోర్చి, నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా చేస్తూ, ప్రజా సంక్షేమాలను గాలికి వదిలి దుష్ట రాజకీయాలు చేసే రాజకీయ నాయకుల బండారాలు బయట పెడుతూ, తమ జీవితం గురించి ఆలోచించకుండా ఎదుటివారి జీవితాలు బాగుండాలనే తపనతో 24 గంటలు పనిచేసే మీడియాపై గుండాల్లాగా దాడి చేయడం చాలా హేయమైన పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు.



మీడియాపై దాడి చేయడం చాలా హేయమైన చర్య అంటూ, ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛను హరించడమే, ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేసే వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని, లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. మహా న్యూస్ పై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే ప్రభుత్వం వారిని వదల వద్దని, వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాల్సిందేనని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మీడియాపై గౌరవం ఉన్నవారు, ప్రజాస్వామ్యవాదులు, ప్రభుత్వ పెద్దలు తక్షణమే స్పందించి, పోలీసు అధికారులు కూడా తక్షణమే స్పందించి దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మఫిషియల్ కమిటీ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ కోరుతున్నారు.

# బనకచర్ల నది జలాలపై విమర్శించడం సిగ్గుచేటు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 28:** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బనకచెర్ల నదిజలాలపై విమర్శించడం సిగ్గుచేటుని,ఢిల్లీలోని తన లిక్కర్ దందా తో అరెస్ట్ అయి తిహార్ జైల్లో ఉండటాన్ని ప్రజల్లోవచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకో వటానికి ఇదోక నాటకం అని కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ మహబూబాబాద్ విమర్శించారు.మహబూబాబాద్ పార్లమెంట్ ఆఫీస్ లో సుతారపు వెంకటనా రాయణ టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి ,ప్రెమ్ చంద్ వ్యాస్ టిడిపి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి లతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో తెలంగాణ కు కెసీఆర్,ఆంధ్ర ప్రదేశ్ కు వైస్ జగన్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు గోదావరి మిగులు జలాల గురించి చర్చలు జరిగాయని,వృధా గా సముద్రంలో కలుస్తున్న 3000 ల టీఎంసీల నీరు వినియోగం గురించి వారు చెసుకున్న ఒప్పందాన్నె చంద్రబాబు నాయుడు కోనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజల్లో తన ఉనికి కాపాడుకోవడానికి ఎమ్మెల్సీ కవిత, చంద్రబాబు నాయుడు మీద అసత్యఅరోపణలు చెస్తూన్నారని తెలిపారు.చంద్రబాబు నాయుడు కి హైదరాబాద్ బిర్యానీ తినిపించి గోదావరి నీళ్లు ను బహుమతిగా ఇచ్చారని మీరంటే,మీరు ఆంధ్ర బిర్యానీ తిన్నది ,రోజా వడ్డించిన రోయ్యల పులుసు తిన్నది గుర్తుకు రావడం లేదా?అదికారంలో ఉన్నప్పుడు మీరు,మీ కుటుంబం తో కలసి అప్పటి సియం జగన్ నివాసంలో విందులు చేశారని మరచిపోవద్దు. ఇదే సమయంలో గోదావరి నీళ్ళు కూడా ఇచ్చింది. మీ కుటుంబమే అని అన్నారు.చంద్రబాబు నాయుడు బనకచర్ల విషయంలో రెండు రాష్ట్రాల హక్కులకు బంగం కలుగకుండా చూస్తానని చెప్పారు. కాని మీరు మాత్రం తెలంగాణ లో మళ్ళీ అధికారంలోకి రావాలని రెండు ప్రాంతాల ప్రజల మధ్య చిచ్చుపెట్టె విదంగా రెచ్చగోట్టి లబ్ది పొందాలని చూస్తున్నారని దినినిప్రజలుగ మనిస్తున్నారని తెలిపారు. బాబు ని ఒక్కమాట అన్న తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ చూస్తూ ఉరీరుకోదని హెచ్చరించారు.



# లైబ్రరీ సైన్స్‌లో పిహెచ్‌డి సాధించిన కరీంనగర్ వాసి...

**తొలి అక్షరం/కరీంనగర్,జూన్28:** కరీంనగర్ పట్టణం సుభాష్ నగర్ కు చెందిన గుండ శ్రీకాంత్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి లైబ్రరీ సైన్స్ లో పి.హెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందారు.లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో ఆర్ కే పవన్ కుమార్ పర్యవేక్షణ లో యూటీలైజేషన్ అఫ్ లైబ్రరీ సైన్సెస్ బై ఫేకల్టీ మెంబర్స్ అండ్ రీసెర్చ్ స్కాలర్స్ ఇన్ ఉస్మానియా యూనివర్సిటీ అండ్ కాకతీయ యూనివర్సిటీ, ఏ కంపారిటివ్ స్టడీ అనే అంశం పై పరిశోధన చేసిన క్రమంలో ఉస్మానియా అధికారులు గత నెలలో డాక్టరేట్ ప్రదానం చేసినట్లు శ్రీకాంత్ తెలిపారు.ప్రస్తుతం హైదరాబాద్ ట్రిపుల్ ఐటి కళాశాల లో విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తనకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సహచర విద్యార్థి న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి అభినందనలు తెలిపారు.



## పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ స్కాలర్షిప్ కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 28:** 2024-25 సంవత్సరానికిగాను మహబూబాబాద్ జిల్లా లో చదువుతున్న (ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, ఈ బి సి) విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ఆఖరు తేది:30.06.2025 ఉన్నందున www.telanganaepass.cgg.gov in వెబ్ సైట్ లో దరఖా స్తు చేసుకోగలరని, అలాగే ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ప్రభుత్వ విద్యాలయములో 5వ తరగతి నుండి పదవ తరగతి చదువు తున్న ఎస్సీ విద్యార్థిని విద్యార్థులు కూడా ఇదే వెబ్ సైట్ లో దర ఖాస్తు చేసుకోగలరని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శా ఖ అధికారి నరసింహస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ సన్నాహక సమావేశం



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 28:** రాబోయే కాలమంతా ఎన్నికల కాలమని బిఆర్ఎస్ కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజలతో ఉండి ప్రజా కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని అన్నారు. మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్. మహబూబాబాద్ లోని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన టిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తల ,మాజీ ప్రజా ప్రతినిదుల సమావేశంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి శంకర్ నాయక్ మాట్లాడాడు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తమ సమస్యలను మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దృష్టికి తీసుకోవచ్చారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు చేపడుతున్నారని ఓటు వేయకుండా కాంగ్రెస్ వేసి తప్పు చేసామని ప్రజలు బాధపడు తున్నారని ప్రజలపై కోపంగా ఉండకుండా వారితో కలిసి సమస్యలపై కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాని ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## మా రిజర్వేషన్ మాకు కావాలి....

**• స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ బీసీలకు కచ్చితంగా ఇవ్వాల్సిందే.... • బీసీ లందరికీ జాతిపిత మా ఆర్.కృష్ణన్ననే • షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షురాలు వరలక్ష్మి**

**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 28:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించి, 42 శాతం రిజర్వేషన్ కేటాయించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్లు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నట్లు జాతీయ బీసీ సేన అధ్యక్షుడు బర్క కృష్ణ తెలిపారు. హైదరాబాద్ నగరంలోని అశోక హెూటల్ లో జాతీయ బీసీ సేన సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తో సహా పలువురు నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన బీసీ సేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాద్నగర్ నియోజకవర్గ బీసీ సేన అధ్యక్షురాలు బాస వరలక్ష్మి మాట్లాడుతూ బీసీ సేన పట్ల గ్రామాల్లో విపరీతమైన ఆకర్షణ పెరిగి చాలామంది బీసీ సేనలో సభ్యత్వాలు తీసుకుంటున్నారని, వంద రోజులలో గ్రామ గ్రామాన తిరిగి బీసీ సేన కమిటీలను ఏర్పాటు చేసి మహిళల్లో చైతన్యం తీసుకు వస్తున్నామని, వచ్చే స్థానిక ఎన్నికలలో పార్టీలతో సంబంధం లేకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, ఒకవేళ అలా కాకుంటే మహిళలందరూ ఉద్యమం చేస్తామని, బీసీలు అంటేనే మొట్టమొదటగా గుర్తొచ్చే ఆర్ కృష్ణయ్యనే బీసీలకు జాతిపిత అని ఆమె అన్నారు. సాధారణ గృహిణిలుగా వంటలు చేసుకునే మేము రౌండ్ టేబుల్ సమావేశానికి వచ్చి మాట్లాడే స్థాయికి ఎదిగామంటే అది మా నాయకులు మాకు ఇచ్చిన స్వాతంత్రం, బీసీ సేన మాకు ఇచ్చిన గౌరవం అని ఆమె అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం లో బీసీ సేన లో మహిళలు తండోపతండాలుగా చేరుతున్నారని, అతి కొద్ది సమయంలోనే బీసీ సేన గ్రామ గ్రామాన విస్తృతంగా వ్యాప్తం చెందిందని, రాబోయే స్థానిక ఎన్నికలలో బీసీ సేన తన ప్రభావం చూపుతుందని, మహిళల పట్ల బీసీ సేన చూపుతున్న మర్యాదకు, మహిళలకు ఇస్తున్న గౌరవానికి మహిళలందరూ బీసీ సేన వెంటే ఉంటారని, స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఐకమత్యం చూపాల్సిన సమయం ఆసన్నమైందని, పార్టీలకతీతంగా మనం స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఐక్యత చూపి, బీసీ సేన ఒక ప్రభంజనాన్ని సృష్టించాలని షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన నాయకులు, నాయకురాళ్లు, కుల సంఘం పెద్దలు, బీసీ సేన రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నవ భారత నిర్మాణ సారథికి స్మృత్యంజలి







- పీవీ ఆశయాలను పీవీ ప్రభాకర్ రావు ముందుకు తీసుకెళ్లాలి
- పి.వి. నరసింహారావుకు ఘన నివాళి
- ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్28:** భారతదేశ రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మాజీ ప్రధాని, భారతరత్న పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అని ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. ఈ పుణ్యదినాన వారి వారసుడిగా వారి ఆశయాలకు కొనసాగింపుగా నిలిచిన పీవీ ప్రభాకర్ రావు ని కలుసుకోవడం తనకు లభించిన గొప్ప గౌరవం అని ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు అన్నారు.పి.వి అద్భుతమైన పరిపాలనా దక్షత, దూరదృష్టి,భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన తీరును నేటి యువతరానికి తెలియజేసే బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం మాకు లభించిన ఒక విశేష అవకాశం. ఇది కేవలం ఒక స్మరణ కార్యక్రమం కాదు, ఒక మహానాయకుడి వారసత్వాన్ని భావితరాలకు అందించే వారధి. **ఆర్థిక సంస్కరణల పితామహుడు:** 1991లో పి.వి. నరసింహారావు ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు, భారతదేశం ఆర్థికంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణం అది. అటువంటి క్లిష్ట సమయంలో ఆయన తీసుకున్న సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చివేశాయి.సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలను అమలు చేయడం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక శక్తివంతమైన దేశంగా నిలిపారు. ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలే నేటి మన బలోపేతమైన ఆర్థిక వ్యవస్థకు పునాది వేసాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. అందుకే పి.వి. ని "భారత ఆర్థిక సంస్కరణల పితామహుడు" గా కీర్తిస్తారు. **బహుముఖ ప్రజ్ఞాశాలి, దార్శనికుడు:** రాజకీయ రంగంలోనే కాకుండా, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లోనూ పి.వి. నరసింహారావు కి గొప్ప ప్రావీణ్యం ఉంది.అనేక భాషల్లో పట్టు, అపారమైన జ్ఞానం ఆయన వ్యక్తిత్వానికి వన్నె తెచ్చాయి. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఒక గొప్ప పండితుడు, ఆలోచనా పరుడు, దార్శనికుడు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసిన నేత ఆయన.**హైదరాబాద్‌లోని ఘాట్ వద్ద పుష్పాంజలి:** ఈ జయంతి సందర్భంగా పి.వి. నరసింహారావు కి మా శ్రద్ధాంజలి ఘటించడానికి హైదరాబాద్‌లోని వారి ఘాట్ వద్ద పుష్పాంజలి కార్యక్రమాన్ని నిర్వహించాము. ఆయనకు పుష్పాంజలి ఘటించి, నూతన భారత నిర్మాణానికి పునాది వేసిన ఆ మహానాయకుడికి మా ప్రగాఢ గౌరవాలను తెలియజేశాము. వారి సేవలను మరోసారి మనస్ఫూర్తిగా స్మరించుకుంటూ, వారి ఆశయాలను పీవీ ప్రభాకర్ రావు ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పాన్ని పునరుద్ఘాటించాము.పి.వి. నరసింహా రావు వారసత్వాన్ని పరిరక్షించడం వారి ఆశయాలను భావి తరాలకు అందించడం ద్వారా మనం వారికి నిజమైన నివాళులర్పించినట్లవుతుంది అని ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు తెలిపారు.

# రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- రైతులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా విత్తనాల పంపిణీ





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),జూన్ 28:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల రైతులు చిరు సంచుల విత్తనాలను అందుకున్నారు.పాలకుర్తిలోని రైతు వేదిక ప్రాంగణంలో శనివారం జరిగిన ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వయంగా రైతులకు విత్తనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.... రైతులకు నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని స్పష్టం చేశారు.ఈ లక్ష్య సాధన కోసం ప్రతి మండలంలోనూ వ్యవసాయ శాఖ సిబ్బందితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆమె తెలిపారు.**రైతు సంక్షేమానికి ప్రభుత్వ నిబద్ధత** తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, వివిధ పథకాల ద్వారా వారికి మద్దతు అందిస్తోందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమం పాలకుర్తి రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆశిస్తున్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తల నిబద్ధత ముఖ్యం

- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి
- పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి
- పాలకుర్తి మండలంలో ఎంపీటీసీ, గ్రామ కోఆర్డినేటర్ల కీలక సమావేశం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్28:** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసే దిశగా పాలకుర్తి నియోజకవర్గంలో కీలక అడుగులు పడుతున్నాయి.పాలకుర్తి మండల కేంద్రంలో శుక్రవారం కొడకండ్ల,పాలకుర్తి మండలాలకు చెందిన ఎంపీటీసీ క్లస్టర్ కమిటీ గ్రామ కోఆర్డినేటర్ కమిటీల సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.**పార్టీ బలోపేతానికి కార్యకర్తల నిబద్ధత ముఖ్యం:** ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీ బలపడాలంటే గ్రామ స్థాయిలో పని చేసే కార్యకర్తల నిబద్ధత అత్యంత కీలకమని ఉద్ఘాటించారు.ఎంపీటీసీలు, గ్రామ కోఆర్డినేటర్లు ప్రజల సమస్యలను అర్థం చేసుకొని, పార్టీ పట్ల విశ్వాసం పెంపొందించే విధంగా కృషి చేయాలి అని ఆమె పిలుపునిచ్చారు .ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసేలా ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఆమె సూచించారు. విస్తృత చర్చలు, భవిష్యత్ కార్యాచరణ సమావేశంలో పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.**వాటిలో ప్రధానమైనవి:** మండలాల వారీగా కమిటీల పనితీరు సమీక్ష. గ్రామస్థాయిలో పార్టీ కార్యాచరణను మరింత పటిష్ఠం చేయడం. సోషల్ మీడియా ద్వారా పార్టీ అభిప్రా యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం. మహిళలు, యువతను పార్టీలో పెద్ద ఎత్తున చేర్చుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించడం.కార్యకర్తలు ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పార్టీ వేదికగా తీసుకెళ్లే విధంగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఝాన్సి రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.పార్టీ పునఃసంఘటన, పటిష్టత దిశగా ఈ సమావేశం ఒక కీలక దశగా నిలిచిందని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.ఈ సమావేశంలో కొడకండ్ల,పాలకుర్తి మండలాల ఎంపీటీసీలు,గ్రామ కోఆర్డినేటర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన, మహిళా నేతలు, పలువురు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# నూతన ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శిగా కొర్ని సురేష్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్28:** మహబూబాబాద్ జిల్లాలో జరిగిన ఎమ్మార్పీఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కొర్ని సురేష్ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో నూతన గ్రామ కమిటీ ఎన్నిక కూడా నిర్వహించబడింది.ఈ ఎన్నికకు జాతీయ ఉపాధ్యక్షులు ఏసీనేపల్లి అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు శేషం కిరణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొర్ని సురేష్ మాదిగ ఏకగ్రీవ ఎన్నిక పట్ల కురవి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కొర్ని సురేష్ మాట్లాడుతూ....ఎమ్మార్పీఎస్ విధివిధానాలకు, సంఘ ప్రయోజనాలకు, కట్టుబాట్లకు లోబడి ఉంటానని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకానికి నిరంతరం కృషి చేస్తూ, సంఘ ప్రయోజనాల కోసం, నాయకుడు మంద కృష్ణ మాదిగ ఆశయాల కోసం శ్రమిస్తానని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సభ్యులు, ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాధుల లక్ష్మణ్‌కి 'దళిత రత్న' పురస్కారం

- దళిత నాయకత్వానికి గౌరవం
- అడ్వకేట్స్ అసోసియేషన్ బీబీజే అధ్యక్షులు చిత్తారీ అనంతయ్య



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్28:** సంగారెడ్డి జిల్లా ముత్తంగి గ్రామ నివాసి సాధుల లక్ష్మణ్ కి 'దళిత రత్న' అవార్డు లభించడం పట్ల అడ్వకేట్స్ అసోసియేషన్ బీబీజే అధ్యక్షులు చిత్తారీ అనంతయ్య హర్షం వ్యక్తం చేశారు.దళిత రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ నిస్వార్థ సేవలను గుర్తించి ఈ పురస్కారంతో సత్కరించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఇది కేవలం లక్ష్మణ్ కి లభించిన గౌరవం మాత్రమే కాదని, దళిత సమాజానికి చేసిన కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు.సాధుల లక్ష్మణ్ దశాబ్దాలుగా దళిత హక్కుల పరిరక్షణకు, వారి అభ్యున్నతికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాలు అనేక మందికి స్ఫూర్తినిచ్చాయి. ముఖ్యంగా, దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి నిరంతరం శ్రమించారు. చిత్తారీ అనంతయ్య మాట్లాడుతూ.... 'దళిత రత్న' పురస్కారం లక్ష్మణ్ కి లభించడం ద్వారా దళిత ఉద్యమానికి కొత్త ఉత్తేజం లభించిందని అన్నారు.ఈ గుర్తింపు భవిష్యత్తులో దళితులు, ఇతర సంచార జాతులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా లక్ష్మణ్ వంటి నాయకులు ముందుండి నడిపించి, వారికి అండగా నిలబడతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.దళితులు తమ హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.దళిత నాయకుల సేవలను గుర్తించి సన్మానించడం, ఇతర దళిత యువతకు, కార్యకర్త లకు ప్రోత్సాహాన్ని ఇస్తుందని అనంతయ్య అభిప్రా యపడ్డారు.భవిష్యత్తులో మరింత మంది నాయకులు దళితుల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముందుకొచ్చి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దళితుల ఐక్యత వర్ధిల్లాలని, జై భీమ్ నినాదంతో ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.ఈ 'దళిత రత్న' అవార్డు కేవలం ఒక వ్యక్తికి లభించిన గుర్తింపు కాదని, దళిత సమాజం సాధించిన పురోగతికి, భవిష్యత్తులో సాధించాల్సిన విజయాలకు ఇది ఒక సూచిక అని చెప్పొచ్చు.సాధుల లక్ష్మణ్ కృషి నిస్సం దేహంగా ప్రశంసనీయం, ఆయన ఆశయాలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని ఆశిస్తున్నాము.

# మహబూబాబాద్‌లో వరద సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే మురళి నాయక్ ఆదేశం

- మహబూబాబాద్ హస్తినాపురం, ఎస్.ఆర్. నగర్ కాలనీల పర్యటన

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), జూన్28:** మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ హస్తినాపురం, ఎస్.ఆర్. నగర్ కాలనీలలో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్. నగర్ కాలనీ అధ్యక్షులు కల్లూరి ప్రభాకర్, కాలనీలోని వరద సమస్య, ముంపు వివరాలను ఫోటోలు, వీడియోల ద్వారా ఎమ్మెల్యేకు వివరించారు. కొత్త బజారు నుంచి పాత బజారు వైపునకు వస్తున్న కాలువ నీరు, వరద నీటిని కాలువ నిర్మాణం ద్వారా మళ్లించి బయటకు పంపేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని మున్సిపల్ డీఈ ఉపేందర్ను ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో పాటు, కాలనీలో పలు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం ఎమ్మెల్యే మురళి నాయక్ స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్. నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి తీగల దుర్గేష్, ట్రెజరర్ పసునూరి విద్యాసాగర్, కమిటీ సభ్యులు రవీందర్, వాంకుడోత్ రమేష్, సాగర్, మురళి, శ్రీను, శోభ, 11వ వార్డు కాంగ్రెస్ ఇన్‌చార్జి నజీర్, కాంగ్రెస్ నాయకులు ఖలీల్, ఎడ్ల రమేష్, గిరిధర్ గుప్తా, మొగిలి ప్రసాద్, వంగ వెంకట్ రమణ, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ రవి నాయక్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే

**- ప్రజా సేవకే అంకితమై నిత్యం ప్రజా సమస్యల తెలుసుకుంటూ పరిష్కార దిశగా కృషి చేస్తున్న ప్రజా సేవకుడే మన ఎమ్మెల్యే డా మురళీ నాయక్**







**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 28:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డ్ లో పలు కాలనీ లో క్షేత్రస్థాయిలో పర్యటించి వారి సమస్యలను తెలుసుకున్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 11వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ గారు ఈరోజు ఉదయం వార్డు లోని పలు కాలనీలు సందర్శించారు.అనంతరం.అక్కడ ఉన్న రోడ్లు,స్ట్రీట్ లైట్స్ ,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, శానిటేషన్, సంబంధించి మున్సిపల్ అధికారులతో చర్చించారు.ఈ వార్డు కి అన్ని సౌకర్యాలు అందించే బాధ్యత నాది అని ఎమ్మెల్యే డా మురళి నాయక్ భరోసా ఇచ్చారు.అంతేకాకుండా పక్కనే ఉన్న ప్రభుత్వ బాలురు హాస్టల్ ను కూడా సందర్శించి పిల్లలతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను తెలుసుకున్నారు హాస్టల్ గదులను, వంట రూమ్ ను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడండి...

**- మంత్రి అడ్లూరికి వినతి విజ్ఞప్తి...**



**తొలి అక్షరం/జగిత్యాల జూన్28:** బుగ్గారం గ్రామంలో గల ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. గ్రామ నడి బొడ్డున గల ప్రభుత్వ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి భవనాలు నిర్మిస్తున్నారని వారు ఆరోపించారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి ప్రభుత్వ భూముల వివరాలు వెలికి తీసి గ్రామ భవిష్యత్ కోసం, ప్రజల సౌకర్యం కోసం కాపాడాలని వారు మంత్రిని కోరారు. విడిసి ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, ప్రధాన కార్య దర్శి పెద్దనవేణి రాజేందర్, పరుమాల చిలుకయ్య, సత్తయ్య, జనసమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, మండల అభివృద్ధి కమిటి యొక్క కోర్ కమిటి వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న లతో పాటు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

### సదాశివపేట నూతన సిఐ వెంకటేశంను కలసిన సిడిసి చైర్మన్ గడిలా రామిరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న

**తొలి అక్షరం/సంగారెడ్డి ,జూన్ 28:** సదాశివపేట నూతన పోలీస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సి ఐ వెంకటేశం ను సి డి సి చైర్మన్ గడిలా రామిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న,వెంకటాపూర్ మాజీ ఎంపీ టీసీ ఒగ్గు శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు ఖలీల్,మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల నాయకులు,సి ఐ వెంకటేశంని కలిసి శాలువాలతో, పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలిపారు. వెంకటేశం మాట్లాడుతూ పట్టణంలోని యువత మద్యం,మత్తుమందులకు, డ్రగ్స్, గంజాయి, లాంటి చట్ట వ్యతి రేక కార్యకలాపాలకు పాల్పడితే కటినా చర్యలు తప్పవన్నారు.




# దేశానికి అంకితమైన నాయకుడు పీవీ నరసింహారావు

- **నాకు ఆదర్శనీయుడైన తండ్రి**
- **పీవీ ప్రభాకర్ రావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్28:** నా తండ్రి, భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి.ఈ సందర్భంగా ఆయనను స్మరించుకోవడం నాకు ఎంతో భావోద్వేగమైన క్షణం. ఆయన కేవలం ఒక గొప్ప రాజనీతిజ్ఞుడు మాత్రమే కాదు, నాకు ఆదర్శప్రాయమైన తండ్రి కూడా. దేశానికి ఆయన చేసిన సేవలు అపారమైనవి. భారతదేశ చరిత్రలో ఆయన పేరు సువర్ణాక్షరాలతో లిఖించదగినది.దేశానికి ఆయన సేవలు నా తండ్రి ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పుడు భారతదేశం ఆర్థికంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణం. దేశం దివాలా అంచున నిలబడి ఉంది. అలాంటి క్లిష్ట సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చేశాయి. ఆయన సరళీకరణ విధానాలకు శ్రీకారం చుట్టి, భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచానికి పరిచయం చేశారు. ఆ సంస్కరణల ఫలితంగానే నేడు మనం చూస్తున్న అభివృద్ధికి పునాదులు పడ్డాయి.అది కేవలం ఆర్థిక రంగంలోనే కాదు, రాజకీయంగా కూడా ఎన్నో ధైర్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, విదేశాంగ విధానంలో స్వతంత్రతను చాటడం వంటివి ఆయన దార్శనికతకు నిదర్శనం. ప్రతి విషయంలోనూ దేశ ప్రయోజనాలనే ఆయన ముందుంచేవారు. ఎలాంటి ఒత్తిళ్లకూ లొంగకుండా, దేశ భవిష్యత్తు కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకోవడానికి ఆయన వెనుకాడలేదు.నాకు ఆయన తండ్రిగా



రాజకీయాల్లో ఎంత బిజీగా ఉన్నా, ఆయన మాకు తండ్రిగా ఎప్పుడూ దూరంగా లేరు. ఆయన బిజీ షెడ్యూల్ మధ్య కూడా మాకు సమయం కేటాయించేవారు. మా చదువు, మా అభిరుచులు, మా సమస్యలు... ప్రతి విషయంలోనూ మాకు మార్గదర్శనం చేసేవారు. ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత మా జీవితాలపై ఎంతో ప్రభావితం చేశాయి.ఆయన నాకు కేవలం తండ్రి మాత్రమే కాదు, ఒక స్నేహితుడు, ఒక గురువు. ఆయనతో మాట్లాడటం, ఆయన అనుభవాలను పంచుకోవడం నాకు ఎప్పుడూ స్ఫూర్తినిచ్చేది. సంక్లిష్టమైన విషయాలను కూడా ఆయన చాలా సరళంగా వివరించి చెప్పేవారు. ఆయన జ్ఞాపకశక్తి, విస్తృతమైన జ్ఞానం నన్ను ఎంతగానో




ఆశ్చర్యపరిచేవి.నాన్నగారు ఎప్పుడూ నిరాడంబరంగా ఉండేవారు. ఎంత ఉన్నత స్థానంలో ఉన్నా, ఆయనలో ఎప్పుడూ ఆడంబరం కనిపించలేదు. ఆయన విలువలు, ఆదర్శాలు మా అందరికీ వారసత్వంగా లభించాయి. దేశానికి సేవ చేయడమే నిజమైన తృప్తి అని ఆయన బలంగా నమ్మేవారు.ఈ రోజు ఆయన జయంతి సందర్భంగా, ఆయనకు నా నివాళులు అర్పిస్తున్నాను. ఆయన ఆశయాలు, ఆదర్శాలు మనందరికీ స్ఫూర్తినిస్తాయి. భారత దేశం ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది.

**-పీవీ ప్రభాకర్ రావు**

# తొర్రూర్ పాటిమీద శివాలయం పునఃప్రారంభం

- **పత్తి సమ్మయ్య తన సొంత ఖర్చుతో ఆలయ నిర్మాణం**

**తొలి అక్షరం/ఉమ్మడి రాష్ట్ర బ్యూరో, తొర్రూరు ప్రతినిధి(పస్తం సాంబ) జూన్28:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని భక్తుల చిరకాల కోరిక నెరవేరుతూ, పాటిమీద ఆలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయం గుడి పునఃప్రారంభానికి సిద్ధమైంది.తొర్రూర్ పట్టణానికి చెందిన ప్రముఖ దాత పత్తి సమ్మయ్య తన సొంత నిధుల నుండి వెచ్చించి ఈ బృహత్తర కార్యాన్ని చేపట్టారు.వచ్చే నెల జూలై 31వ తేదీన శివాలయం పునఃప్రారంభం కానుంది.ఈ శుభకార్యానికి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పత్తి సమ్మయ్య విజ్ఞప్తి చేశారు.

**పత్తి సమ్మయ్య దాతృత్వం:**

ఒక స్ఫూర్తిదాయక అడుగు తొర్రూర్ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతా వరణాన్ని పెంపొందించడంలో భాగంగా పత్తి సమ్మయ్య తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం. తన సొంత ఖర్చుతో విరాళంతో శివాలయం నిర్మాణం చేపట్టడం ఆయన దాతృత్వానికి, సేవాభా వానికి నిదర్శనం. ఈ ఆలయం స్థానిక భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారడమే కాకుండా, పట్టణానికి ఒక నూతన శోభను తీసుకురానుంది.

**పునఃప్రారంభ వేడుకకు భారీ ఏర్పాట్లు:**

జూలై 31న జరగనున్న పునఃప్రారంభ వేడుకను ఘనంగా



నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో తొర్రూర్ జంగమశ్వర కమిటీ సభ్యులు చురుకుగా పాల్గొంటున్నారు.వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించబడతాయి. ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై శివుడి ఆశీస్సులు పొందాలని పత్తి సమ్మయ్య ఆహ్వానిస్తునారు.

**జంగమేశ్వర కమిటీ సభ్యుల తోడ్పాటు:**

ఈ ఆలయ నిర్మాణంలోనూ, పునఃప్రారంభ వేడుకల నిర్వహణలోనూ తొర్రూర్ జంగమేశ్వర కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారు. కమిటీ చైర్మన్ పత్తి సమ్మయ్య ఆధ్వర్యంలో అధ్యక్షుడు మరియు గురుస్వామి టేకు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు అల్లం వెంకన్న, జనరల్ సెక్రెటరీ పస్తం సాంబ, ఉప కార్యదర్శి నర్కుటి జంపా క్యాషియర్ నర్కుటి అనిల్, ఈ కార్యక్రమ విజయవంతానికి కృషి చేస్తున్నారు. వారి సమష్టి కృషి, సేవలు ఆలయ నిర్మాణానికి, భక్తుల సౌలభ్యానికి ఎంతగానో తోడ్పడ్డాయి.

**ఆధ్యాత్మిక ప్రదేశంగా తొర్రూర్:**

ఈ నూతన శివాలయం ఏర్పాటుతో తొర్రూర్ పట్టణం మరింత ఆధ్యాత్మిక ప్రదేశంగా విలసిల్లడం ఖాయం. స్థానికులకు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇది ఒక ముఖ్యమైన పుణ్యక్షేత్రంగా మారనుంది. భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు ఈ ఆలయం కేంద్రంగా నిలుస్తుందని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టేకు వేంకన్న,టేకు జంపా, రేబల్లి సాయి,పస్తం యాకన్న, కిన్నెర జీవ సమ్మయ్య, తూర్పాటి సతీష్, పస్తం గజనందు, భూతం సైదులు, టేకు సందీప్, టేకు సాగర్,నర్కుటి సాయి, పస్తం ప్రసాద్, కనుగురి హరీష్, కళ్యాణి విజయ్,ఓం నమశ్శివాయ

# సంయమనం పాటిస్తున్నా....సహనాన్ని పరీక్షించొద్దు...

- **అక్రమార్కుల బండారం బయట పెడతా**
- **ఎవరినీ వదిలే ప్రసక్తే లేదు**
- **రసమయికి ఎమ్మెల్యే కవ్వంపల్లి హెచ్చరిక ...**

**తొలి అక్షరం/తిమ్మాపూర్,జూన్28:** గత బీఆర్ఎస్ హయాంలో అక్రమాలకు,ఆక్రమణలకు పాల్పడిన వారి భరతం పడతానని, ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం ఎల్ఎండీ కాలనీలో క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతుంటే పనీ పాట లేని రసమయి బాలకిషన్, అతని అనుచరులు అడ్డగోలుగా ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత కాలంగా పథకం ప్రకారం అసత్యపు ఆరోపణలతో దుష్ప్రచారం కొనసాగిస్తున్నారని, అప్పుడప్పుడు ఖండించినా తీరుమార్చుకోవడం లేదన్నారు. ఇంతకాలం సంయమనం పాటిస్తూ వస్తున్నానని, ఇంకా సహనాన్ని పరీక్షించొద్దని కవ్వంపల్లి పేర్కొన్నారు. ఇక నుంచి ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు.



ఇప్పటికే బీఆర్ఎస్ నేతల అక్రమ కట్టడాలను, ఆక్రమణలు తొలగించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇక ముందు కూడా అలాంటి అక్రమార్కుల భరతం పడతానని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన దళిత బందులో అనేక అవకతవకలు జరిగాయని, బీఆర్ఎస్ కార్యకర్తలనే లబ్ధిదారులుగా ఎంపిక చేశారని, లంచాలు తీసుకొని యూనిట్లు ఇప్పించిన విషయం మానకొండూర్ నియోజకవర్గ ప్రజలందరికీ తెసుసని ఆయన పేర్కొన్నారు. దళిత బంధులో మూడు లక్షలు తీసుకొంటున్నారని సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఆయన ఉటంకించారు. పదేళ్లు అధికారం కట్టబెడితే ఆటపాటలతోనే కాలంగడిపిన రసమయి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించిన పాపాన పోలేదని, పేదల సంక్షేమాన్ని గాలికొదిలారని ఎద్దేవా చేశారు. పదేళ్ల కాలంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎన్ని కట్టించావో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇవ్వలేని రసమయి కూడా పేదోళ్లకు ఇళ్లు ఇస్తుంటే జీర్ణించుకోలేక ఆ పథకం అమలుపై విషం చిమ్ముతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నదని చెప్పారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునికి కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామంటే ఇంతకు మించిన పారదర్శత ఇంకేముందని ఆయన ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా వాగడం సరికాదన్నారు. పేదల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం కావాలని, ఆ లక్ష్య సాధన కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన చెప్పారు. అమలులో ఉన్న ఉచిత బస్సు ప్రయాణాలపై బీఆర్ఎస్ వాళు చెత్తవాగుడు వాగుతూ మహిళలను అవమానప రుస్తున్నారని ఆయన విమర్శించారు. మానకొండూర్‌లో 5557 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 14.98 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, సిరిగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, మాచర్ల అంజయ్య, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త రాజిరెడ్డితోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు,సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.